

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 202 పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం - 24 - డిసెంబర్- 2024

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## రేవతి కుటుంబానికి మైత్రీ మూవీ మేకర్స్ రూ.50 లక్షల ఆర్థిక సాయం



సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి

బాధిత కుటుంబాన్ని కలిసి చెక్కు అందించిన నిర్మాత నవీన్

కిమ్స్‌లో శ్రీతేజ్‌ను పరామర్శించిన మంత్రి కోమటిరెడ్డి

## తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు..




హైదరాబాద్, డిసెంబర్ 23: నటుడు మంచు మోహన్ బాబుకు తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. మోహన్‌బాబుపై రాచకొండ పోలీస్ స్టేషన్‌లో హత్యాయత్నం కేసు నమోదు అయ్యింది. ఈ నేపథ్యంలో మోహన్ బాబు తెలంగాణ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఇదే అంశంపై గతంలో హైకోర్టులో విచారణకు రాగా.. ఈరోజు మరోసారి మోహన్ బాబు పిటిషన్‌పై హైకోర్టు విచారించింది.

## నెల్లూరులో.. యువకుడిని చితక్కొట్టిన దెయ్యం..!



నెల్లూరు :దెయ్యం.. కళ్లకి కనిపించదు. ఉందో.. లేదో.. కూడా నిర్ధారించడం కష్టం. కానీ, ఈ పేరు వింటేనే చాలామందికి హడల్! సినిమాల్లో చూపించినట్లుగా నిర్మానుష్యమైన ప్రాంతాలు, పాడుబడ్డ బంగాళాల్లో దెయ్యాలు తిరుగుతుంటాయని నమ్ముతుంటారు. కొందరేమో, ఈ కాలంలో కూడా ఆత్మల గోలేంటని కొట్టిపడేస్తారు. ఇప్పుడిదే విషయం చర్చనీయాంశంగా మారింది నెల్లూరు జిల్లాలో. పగలు, రాత్రి తేడా లేకుండా రోడ్లపై తిరిగేవాళ్లపై దెయ్యం దాడిచేస్తోందనే పుకార్లు షికారు చేస్తున్నాయి. ఇంతకీ, ఏం జరిగిందంటే.. నెల్లూరు : దెయ్యం పేరు చెబితే ఎలాంటి వారైనా భయపడాల్సిందే..

## రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే కానీ నడిపేది బీజేపీ..



- ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ దాన్ని బీజేపీ పార్టీ నడిపిస్తున్నదని
- దీన్ని బట్టి చూస్తే ఆ రెండు పార్టీలు కలిసే పనిచేస్తున్నట్లు స్పష్టమవుతోంది".
- ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యల నుంచి దృష్టి మిగతా..2లో

# మరోసారి ఉదారత చాటుకున్న మంత్రి నారా లోకేశ్..

ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న వారికి సాయం చేస్తూ బాసటగా నిలుస్తున్నారు.

ఓ విద్యార్థికి తాను అండగా ఉన్నానంటూ నారా లోకేష్ భరోసా

ప్రాణాపాయ స్థితిలో ఉన్న అనూషకు అండగా నిలిచిన మంత్రి నారా లోకేష్




అమరావతి: ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరోసారి ఉదారతను చాటుకున్నారు. ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న వారికి సాయం చేస్తూ బాసటగా నిలుస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో తన దృష్టికి వస్తున్న సమస్యలపై త్వరిత గతిన స్పందిస్తూ శెభాష్ అనిపించుకుంటున్నారు. విద్యార్థుల సమస్యలపై లోకేష్ స్పందిస్తున్న తీరుపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే ఓ విద్యార్థికి తాను అండగా ఉన్నానంటూ నారా లోకేష్ భరోసా ఇచ్చారు. నూజివీడు ట్రిపుల్ ఐటీకి చెందిన ఓ విద్యార్థిని మెదడు సంబంధిత సమస్యతో తీవ్రంగా బాధపడుతోంది. అయితే విద్యార్థిని సమస్యను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో లోకేష్ స్పందించి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. మిగతా..2లో

## విశాఖ వాసులకు గుడ్ న్యూస్ చెప్పిన కేంద్ర మంత్రి



- అభద్రతా భావం వద్దంటూ కార్మికులను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సూచించారు.
- 7 లక్షల79 వేల మందికి ఉపాధి కల్పించామన్నారు.
- ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రైల్వే జోన్ అంశాన్ని ముందుకు తీసుకెళ్లామని స్పష్టం

విశాఖపట్నం, డిసెంబర్ 23: విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కష్టాల నుంచి గట్టు ఎక్కించేందుకు మిగతా..2లో

## వైసీపీ హయాంలో మున్సిపల్ నిధులు పక్కదారి పట్టాయని ఆరోపణ



- మున్సిపాలిటీకి ఫీజు చెల్లిస్తే అనుమతులు వస్తాయన్న నారాయణ
- ఆధునిక సాంకేతికతతో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపడతామని వెల్లడి
- ప్రస్తుతం పనులు చేపట్టడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని చెప్పారు.

అమరావతి: పట్టణ ప్రాంతాల్లో ఐదు అంతస్తుల వరకు భవన నిర్మాణాలకు ప్రత్యేక అనుమతులు అవసరం లేదని ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. మిగతా..2లో

# బీసీ వెల్ఫేర్‌పై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు




బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంపై మంత్రుల కమిటీ సూచనలపై కసరత్తు

నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

2వేల మందికి ఉపాధి కల్పించే యూనిట్‌ను ఏర్పాటు

పెద్ద ఎత్తున పెట్టుబడులు, ఉపాధి కల్పనా యూనిట్లను పర్యవేక్షించాలని ఆయా

అమరావతి: బీసీ వెల్ఫేర్‌పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ(సోమవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంపై మంత్రుల కమిటీ సూచనలపై కసరత్తు చేశారు.

## పుష్ప సినిమాపై సీతక్క హాట్ కామెంట్స్

- పుష్ప సినిమా వివాదంపై తెలంగాణ మంత్రి సీతక్క సోమవారం ములుగులో సంచలన వ్యాఖ్యలు
- సందేశాత్మక సినిమాలు తీస్తే ప్రజలు స్వాగతిస్తారని ఆమె స్పష్టం చేశారు.
- సినిమాలు నేర ప్రవృత్తిని పెంచేలా ఉన్నాయని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం



ములుగు, డిసెంబర్ 23: అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప సినిమా వివాదంపై తెలంగాణ మంత్రి సీతక్క సోమవారం ములుగులో సంచలన వ్యాఖ్యలు చేశారు. జై బీమ్ లాంటి సందేశాత్మక సినిమాలకు అవార్డులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి చిత్రాలకు ప్రోత్సాహకాలు సైతం లేవన్నారు. కానీ ఒక స్మగ్లర్.. పోలీస్ దుస్తులు విప్పి నిలబెట్టి.. పోలీస్‌స్టేషన్ కొన్న సినిమాలకు మాత్రం కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇవ్వడం దేనికి సంకేతమన్నారు. స్మగ్లర్ హీరో అంటే అదేం సినిమా? అని మంత్రి సీతక్క ప్రశ్నించారు. స్మగ్లర్ హీరో.. స్మగ్లింగ్ కట్టడి చేసే పోలీస్.. విలన్ ఎలా అవుతాడని మంత్రి సీతక్క సందేహం వ్యక్తం చేశారు.

### 2024: ఢిల్లీ మద్యం కుంభకోణం.. రాజకీయ ప్రకంపనలు

అయితే సందేశాత్మక సినిమాలు తీస్తే ప్రజలు స్వాగతిస్తారని ఆమె స్పష్టం చేశారు. రెండు హత్యలు చేసిన నేరస్థుడు మహారాష్ట్రలో పుష్ప 2 సినిమా చూస్తూ దొరికిపోయాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇలాంటి సినిమాలు నేర ప్రవృత్తిని పెంచేలా ఉన్నాయని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు.

మిగతా..2లో

## తప్పు చేసిన వారు తప్పించుకోలేరు..



- కూటమి ప్రభుత్వం వచ్చాక రైతు సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు
- గత ప్రభుత్వం రైతులకు రూ.1600 కోట్లు బకాయిలు పెట్టిందని..
- రైతు పండించే పంటను కొనుగోలు చేసి నాలుగు గంటల్లో డబ్బులు వేస్తున్నామన్నారు.
- వర్షాలకు దెబ్బతిన్న ప్రతి ధాన్యపు గింజా కొంటామని స్పష్టం చేశారు.

శ్రీకాకుళం, డిసెంబర్ 23: గత ఐదేళ్లలో రైతు బక్క చిక్కిపోయాడని.. కూటమి ప్రభుత్వం వచ్చాక రైతు సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు చేశారు. మిగతా..2లో

## అడిగినవాళ్లను అదరగొడుతుండు.. ప్రశ్నిస్తే పగబడుతుండు..

- రేవంత్ ఏడాది పాలనలో ఓర్లుడే కానీ.. ఓదార్పు లేదన్నారు.
- అడిగినవాళ్లను అదరగొడుతున్నాడని.. ప్రశ్నిస్తే పగబడుతున్నాడని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు.
- రేవంత్ ఏడాది పాలనలో ఓర్లుడే కానీ.. ఓదార్పు లేదన్నారు.
- నమ్మి ఓట్లేస్తే ప్రజలకు గాడిద గుడ్డు మిగిల్చాడని..
- ఏడాది పాలనలో రైతుబంధు ఇయ్యలే.. యాసంగి రైతుబంధు ఎప్పుడు ఇస్తావో చెప్పు అని అడిగామన్నారు.




హైదరాబాద్ : సీఎం రేవంత్‌రెడ్డి అడిగినవాళ్లను అదరగొడుతున్నాడని.. ప్రశ్నిస్తే పగబడుతున్నాడని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ మెదక్ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక క్రిస్మస్ కానుకలు ఇవ్వలేదని ఆరోపించారు. కేసీఆర్ అధికారంలో ఉండగా క్రిస్మస్ అధికారికంగా నిర్వహించామని గుర్తు చేశారు. అన్ని మతాలకు రేవంత్ రెడ్డి అన్యాయం చేశాడన్నారు. రేవంత్ ఏడాది పాలనలో ఓర్లుడే కానీ.. ఓదార్పు లేదన్నారు. అడిగినవాళ్లను అదరగొడుతుండని.. ప్రశ్నిస్తే పగబడుతుండని మండి పడ్డారు. అసెంబ్లీ లో రేవంత్ అన్ని అబద్ధాలు మాట్లాడుతూ.. అసెంబ్లీని అపవిత్రం చేశాడంటూ మండిపడ్డారు.

### రేవంత్ పాలనలో క్రైమ్ రేట్ 41శాతం పెరిగింది..

రాష్ట్రంలో క్రైమ్‌రేట్ 41శాతం పెరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ ఏడాది పాలనలో 25వేల కేసులయితే.. రేవంత్ పాలనలో 35వేల కేసులు పెరిగాయన్నారు. పరిపాలనలో సీఎంగా.. హోంమంత్రిగా ఫెయిల్ అయ్యాడని విమర్శించారు. మిగతా..2లో

## మరోసారి ఉదారత చాటుకున్న మంత్రి నారా లోకేశ్..

మొదటి పేజి తరువాయి

మంత్రి లోకేష్ చేసిన సాయంపై విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. శ్రీకాకుళానికి చెందిన మురపాల అనూష అనే విద్యార్థిని నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఇంజనీరింగ్ మొదటి ఏడాది చదువుతోంది. ఎంతో చురుగ్గా ఉండే అనూషకు హఠాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఆమె ప్రాణం నిలబెట్టేందుకు మెరుగైన వైద్యం కోసం సాయం అందించాలని సోషల్ మీడియా వేదిక ట్విట్టర్(ఎక్స్) ద్వారా మంత్రి నారా లోకేష్‌కు అనూష సహచర విద్యార్థులు, తల్లిదండ్రులు, బంధువులు విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన లోకేష్.. తన టీం ద్వారా అవసరమైన వైద్యసాయం అందించాలని సూచించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న అనూషకు అండగా నిలిచిన మంత్రి నారా లోకేష్‌కు ట్రిపుల్ ఐటీ పూర్వ విద్యార్థిని పద్మజ ఎక్స్ ద్వారా ధన్యవాదాలు తెలిపారు. ధన్యవాదాలు లోకేష్ అన్న అంటూ నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు పోస్ట్‌లు పెడుతూ అభిమానం చాటుకున్నారు. నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థుల పట్ల మంత్రి లోకేష్ చూపిస్తున్న ఆదరాభిమానాలు జీవితంలో మర్చిపోలేం అంటూ ట్విట్టర్‌లో(ఎక్స్) విద్యార్థులు పోస్ట్‌లు పెట్టారు. గతంలో కూడా పలువురు విద్యార్థులకు మంత్రి నారా లోకేష్ బాసటగా నిలిచిన వైనాన్ని విద్యార్థులు గుర్తుకుతెచ్చుకున్నారు. ఆపదలో సాయం చేయడంలో లోకేష్ ఎప్పుడూ ముందు ఉంటారని విద్యార్థులు థ్యాంక్స్ చెబుతున్నారు.

## నెల్లూరులో.. యువకుడిని చితక్కొట్టిన దెయ్యం..!

మొదటి పేజి తరువాయి

నేటి ఆధునిక కాలంలోనూ దెయ్యాలకు సంబంధించిన ఘటనలు ఎన్నో వింటుంటాం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చనిపోయిన కొందరు వ్యక్తులు పగ తీర్చుకునేందుకు దెయ్యాలుగా వచ్చారనే ప్రచారానికి సంబంధించిన ఘటనల గురించి విన్నాం. ముఖ్యంగా పిల్లలు మారాం చేస్తే దెయ్యం వచ్చి తినేస్తోందంటూ భయపెడుతూ ఉంటారు. చెట్లపై దెయ్యాలు ఉంటుంటాయనే మూఢ నమ్మకాల గురించి విన్నాం. గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి 8 దాటితే ఫలానా దారిలో పోవద్దని పెద్దలు చెబుతుంటారు. ఫలానా ప్రాంతంలో దెయ్యం ఉంటుంది. అటువైపుగా పోవద్దని చెబుతారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం ఈ మూఢనమ్మకాలు కొంచెం తగ్గాయనే చెప్పుకోవాలి. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతుండటంతో పాటు.. మండల, జిల్లా కేంద్రాలతో అనుసంధానం చేస్తుండటంతో ప్రజల్లో కొంతమేరకు భయాందోళనలు తగ్గుతున్నాయి. అయినప్పటికీ, అక్కడక్కడ దెయ్యాలు తిరుగుతున్నాయనే వార్తలు అప్పుడప్పుడు వినిపిస్తూనే ఉంటాయి. తాజాగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఇలాంటి ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం ఆ జిల్లాలో దెయ్యం పేరు చెబితే ప్రజలు హడలిపోతున్నారు. ఆ ప్రాంతానికి రాత్రి సమయంలో వెళ్లాలంటే భయపడిపోతున్నారు.

### జొన్నవాడ రోడ్డులో..

నెల్లూరు జిల్లా జొన్నవాడ రోడ్డులో ట్రాన్స్ జెండర్ రూపంలో దెయ్యం తిరుగుతుందనే పుకార్లు జిల్లా మొత్తం వ్యాపించాయి. ఇటీవల ఓ యుడకుడిపై దెయ్యం దాడికి పాల్పడిందని, నెల్లూరులోని ఓ ఆసుపత్రిలో యువకుడు చికిత్స పొందుతున్నాడనే ప్రచారం విస్తృతంగా జరుగుతోంది. అయితే ఇది కేవలం పుకార్లు మాత్రమేనని, ఇందులో ఎలాంటి వాస్తవం లేదని అధికారులు చెబుతున్నారు. కొందరైతే సోషల్ మీడియాలో దెయ్యానికి సంబంధించిన అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. దీంతో స్థానికులు భయాందోళన చెందడంతో పాటు.. అటుగా వెళ్లాలంటే ఎవరైనా భయపడే పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో సోషల్ మీడియాలో దెయ్యాల పేరిట ఎవరైనా పుకార్లు వ్యాప్తి చేసినా, అసత్య ప్రచారం చేసినా చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు. గతంలోనూ దెయ్యం సంచరిస్తుందనే వార్తలు వచ్చాయి. అయినప్పటికీ ఎక్కడా దెయ్యాలు సంచరిస్తున్నాయడానికి ఆధారాలు లభించకపోవడంతో అధికారులు వీటిని పుకార్లుగానే చూస్తున్నారు.

## రేవతి కుటుంబానికి మైత్రీ మూవీ మేకర్స్ రూ.50 లక్షల ఆర్థిక సాయం

మొదటి పేజి తరువాయి

పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో గల సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన రేవతి కుటుంబానికి చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. నిర్మాత నవీన్ బాధిత కుటుంబానికి రూ.50 లక్షలు అందజేశారు. సోమవారం నాడు ఆయన బాధిత కుటుంబాన్ని కలిసి చెక్కును అందజేశారు. పుష్ప-2 సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కించింది. ఈ నెల 4న సినిమా ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి మృతి చెందారు. ఆమె తనయుడు శ్రీతేజ్ తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. రేవతి కుటుంబానికి అండగా ఉంటామని నటుడు అల్లు అర్జున్ ఇప్పటికే ప్రకటించారు. ఈ క్రమంలో మైత్రీ మూవీస్ సంస్థ బాధిత కుటుంబానికి రూ.50 లక్షలను అందించింది.

## వైసీపీ హయాంలో మున్సిపల్ నిధులు పక్కదారి పట్టాయని ఆరోపణ

మొదటి పేజి తరువాయి

లేఅవుట్, భవనాలకు సంబంధించి మున్సిపాలిటీకి ఫీజు చెల్లిస్తే అనుమతులు వస్తాయని చెప్పారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసి అనుమతులు పొందవచ్చని తెలిపారు. ఇతర శాఖల అనుమతులు అవసరం లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని పట్టణాల్లో రోడ్లు, వీధి దీపాలు, తాగునీరు, వరదనీరు, ఘన వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై 15 రోజుల్లో డీపీఆర్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పాత పన్ను బకాయిల వసూళ్లకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. వైసీపీ హయాంలో మున్సిపల్ నిధులను పక్కదారి పట్టించారని నారాయణ ఆరోపించారు. ప్రస్తుతం పనులు చేపట్టడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని చెప్పారు. వైజాగ్ లో వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఆధునిక సాంకేతిక విధానంతో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపడతామని చెప్పారు.

## బీసీ వెల్ఫేర్‌పై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు

మొదటి పేజి తరువాయి

స్థానిక సంస్థల్లో బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్ల సాధనకు న్యాయపరమైన పోరాటం చేస్తున్నామని అన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బీసీ హాస్టళ్లలో వసతుల కల్పన, బాలికల హాస్టళ్ల తక్షణ మరమ్మతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. పింఛన్ల తొలగింపు కాదు...పింఛన్ల తనిఖీ జరుగుతుందని సీఎం చంద్రబాబు చెప్పారు. స్కిల్ ఎడ్యుకేషన్ కోసం 104 బీసీ హాస్టళ్లలో ఎస్.ఆర్.శంకరన్ నాలెడ్జ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

## మేయర్, ఎమ్మెల్యే మధ్య మాటల యుద్ధం

## పెట్టుబడులపై సీఎస్ నీరబ్ కుమార్ కీలక చర్చ..

అమరావతి: ఏపీసచివాలయంలో ఎస్ఐపీసీ సమావేశం ఇవాళ(సోమవారం) జరిగింది. సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశంలో కీలక అంశాలపై చర్చించారు. సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ(ఎస్ఐపీసీ)సమావేశంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన వివిధ కంపెనీలు, సంస్థల నుంచి వచ్చిన ప్రతిపాదనలపై కమిటీలో చర్చించారు. ఈ ప్రతిపాదనలకు తదుపరి ఆమోదం నిమిత్తం ఎస్ఐపీబీకి సిఫార్సు చేశారు. ఇన్వెస్ట్‌మెంట్ ట్రాకర్ అంశాన్ని అధికారులతో సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ సమీక్షించారు. పెద్ద ఎత్తున పెట్టుబడులు, ఉపాధి కల్పనా యూనిట్లను పర్యవేక్షించాలని ఆయా శాఖలను సీఎస్ ఆదేశించారు. జిల్లా స్థాయిలో సంబంధిత శాఖాధిపతి సహాయంతో జీఎండీఐసీ, రాష్ట్ర స్థాయిలో శాఖాధిపతులు యూనిట్ల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. 2వేల మందికి ఉపాధి కల్పించే యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి టీసీఎస్ చేసిన ప్రతిపాదనకు ఎస్ఐపీబీకి సిఫార్సు చేశారు. రూ. 65 వేల కోట్లతో వివిధ జిల్లాల్లో 500 యూనిట్ల ఏర్పాటుకు రిలయన్స్ చేసిన ప్రతిపాదనకు కూడా ఎస్ఐపీబీకి సిఫార్సు చేశారు.

## విశాఖ వాసులకు గుడ్ న్యూస్ చెప్పిన కేంద్ర మంత్రి

మొదటి పేజి తరువాయి

కేంద్ర ఉక్క శాఖ మంత్రి కుమారస్వామి ఆలోచిస్తున్నారని పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. స్టీల్ ప్లాంట్‌పై కేంద్రం సానుకూల ఆలోచనతో ఉందన్నారు. అభద్రతా భావం వద్దంటూ కార్మికులను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సూచించారు. రాష్ట్ర ప్రజల మనోభావాలు, వారి ఆలోచనలకు అనుగుణంగానే కేంద్రం చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. సోమవారం విశాఖపట్నంలో రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. దేశం కోసం ఎక్కడికైనా వెళ్లి పని చేయడానికి ఉత్తరాంధ్ర నుంచి ప్రజలు సిద్ధంగా ఉండటం హర్షించదగ్గ విషయమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతను ప్రోత్సహిస్తూ యువశక్తిని ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. రోజ్ గారి మేళాల ద్వారా 13 సార్లు.. 7 లక్షల79 వేల మందికి ఉపాధి కల్పించామన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రైల్వే జోన్ అంశాన్ని ముందుకు తీసుకెళ్లామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 50 ఎకరాల స్థలాన్ని సైతం ఇవ్వ లేక పోయిందని మండిపడ్డారు.

### 2024: ఢిల్లీ మద్యం కుంభకోణం.. రాజకీయ ప్రకంపనలు

కేంద్ర, రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చిన తర్వాత రైల్వే జోన్ కార్యరూపం దాలుస్తుందన్నారు. ఇక జూన్ 26వ తేదీ నాటికి భోగాపురం విమానాశ్రయం పూర్తవుతోందని తెలిపారు. భోగాపురం విమానాశ్రయం.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి బాసటగా నిలుస్తోందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేశ్ కృషితో టీసీఎస్, లూలు నాయుడు సంతోషం వ్యక్తం చేశారు.

# తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు..

మొదటి పేజి తరువాయి




ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. మరోవైపు మోహన్ బాబు అరెస్ట్ కోసం రాచకొండ పోలీసులు రంగం సిద్ధం చేశారు. ఈనెల 24 వరకు మోహన్ బాబుకు కోర్టు గడువు ఇచ్చిందని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. 24 తర్వాత మోహన్‌బాబుకు నోటీసులు ఇస్తామని, చట్టపరమైన చర్యలు ఉంటాయని సీపీ వెల్లడించారు. అయితే నోటీసులు ఇచ్చినప్పటికీ కోర్టుకు హాజరుకాని పక్షంలో తగిన చర్యలు ఉంటాయని పోలీసులు చెబుతున్నారు. విచారణకు రావాల్సిందిగా మోహన్‌బాబుకు పోలీసులు నోటీసులు జారీ చేయనుండగా.. విచారణకు వచ్చేందుకు సమయం కావాలని మోహన్ బాబు కోరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే నోటీసులకు స్పందించని పక్షంలో మోహన్ బాబు అరెస్ట్ ఖాయమని రాచకొండ పోలీసులు చెబుతున్నారు. కాగా.. జన్‌పల్లిలో మంచు మోహన్‌బాబు, మంచు మనోజ్‌కు మధ్య జరిగిన వివాదం నేపథ్యంలో.. ఆ వార్తలను కవరేజ్ చేసేందుకు వచ్చిన ఓ మీడియా ప్రతినిధిపై మోహన్ బాబు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. దీంతో సదరు జర్నలిస్ట్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ దాడి నేపథ్యంలో మోహన్‌బాబుపై పోలీసులు కేసు నమోదు చేయగా.. జర్నలిస్టు సంఘాల ఆందోళనలతో ఆ కేసు కాస్తా హత్యాయత్నం కేసుగా మార్చారు. అనంతరం మోహన్‌బాబు కొన్ని రోజుల పాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. పోలీసుల నోటీసులకు కూడా స్పందించలేదు. దాంతో మోహన్‌బాబు పరారయ్యారంటూ మీడియాలో కూడా వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అజ్ఞాతం వీడి బయటకు వచ్చిన మోహన్ బాబు.. తనకు ఆరోగ్యం సరిగా లేదని.. విశ్రాంతి తీసుకుంటున్నానని, మెడికేషన్‌లో ఉన్నానని పోలీసులకు సమాచారం అందించారు. అలాగే ముందస్తు బెయిల్ పిటిషన్ కోసం మోహన్‌బాబు హైకోర్టును ఆశ్రయించారు. ఇందులో భాగంగా మోహన్ బాబు పిటిషన్‌పై రెండు సార్లు విచారణ జరుగగా నేటికి వాయిదా వేసింది. ఈరోజు విచారణలో భాగంగా ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుదీర్ఘ వాదనలు జరిగాయి. అనంతరం మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో పోలీసుల నోటీసులకు స్పందించని పక్షంలో మోహన్ బాబు అరెస్ట్ తప్పదా... మోహన్ బాబు విషయంలో ఏం జరగబోతోంది అనే ఉత్కంఠ సర్వాత్ర నెలకొంది.

# పుష్ప సినిమాపై సీతక్క హాట్ కామెంట్స్

మొదటి పేజి తరువాయి



అయినా మానవతా దృక్పథం ఉన్న సినిమాలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మతాలు, కులాలు ముఖ్యం కాదని.. మనిషికి ఉండవలసింది మానవత్వమని సీతక్క స్పష్టం చేశారు. మానవత్వం ఉన్న సినిమాలకు ప్రోత్సాహం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆమె సూచించారు. చంకలో బిడ్డ పెట్టుకుని ఒక పేద మహిళపై హక్కులు కోసం పోరాడిన జై బీమ్ సినిమాకు అవార్డు సైతం రాలేదన్నారు. అయితే సినిమాలను మాత్రం తాము గౌరవిస్తామని చెప్పారు.

### హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో ఘరానా మోసం..

మరోవైపు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సోమవారం గాంధీ భవన్‌లో మాట్లాడుతూ.. హీరో అల్లు అర్జున్‌తోపాటు టాలీవుడ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కోపం లేదన్నారు. అయినా అల్లు అర్జున్, సినిమా ఇండస్ట్రీతో తమకు వైరం ఏముంటుందని ఆయన ప్రశ్నించారు. బాధ్యత లేకుండా వ్యవహరించడం వల్లే ఇలా జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. సినిమా హాల్‌కు హీరో, హీరోయిన్ రావడానికి పోలీసులు పర్మిషన్ ఇవ్వలేదన్నారు. సామాన్యులకు ఇబ్బంది ఎదురవుతోందనే స్పెషల్ షోలు ఇవ్వకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. హ్యూమిలేట్ చేస్తున్నారంటూ అల్లు అర్జున్ చెప్పడం తప్పు అని పేర్కొన్నారు. ఎవరో ఇచ్చిన స్క్రిప్ట్ చదివి ప్రభుత్వాన్ని డ్యామేజ్ చేసే ప్రయత్నం అల్లు అర్జున్ చేశారని వివరించారు. అయినా ఒక మహిళ ప్రాణాలు పోతే ప్రతిపక్షాలకి బాధ్యత ఉండదా? అని ప్రశ్నించారు. అల్లు అర్జున్ నివాసంపై ఎవరో దాడి చేశారని.. కానీ ఆ పని కాంగ్రెస్ పార్టీ నేతలు చేశారనే ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దాడి చేసిన వ్యక్తులు బీఆర్ఎస్ కండువాతో కేటీఆర్ తో ఫోటోలు దిగారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. టాలీవుడ్‌లో అన్ని సమస్యలు దిల్ రాజుకు తెలుసునన్నారు. అందుకే ఆయనకు కార్పొరేషన్ చైర్మన్ పదవి కేటాయించామని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు. ఫిల్మ్‌నగర్‌ని నెలకొల్పింది కాంగ్రెస్ పార్టీనేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రధానమంత్రి రిలీఫ్ ఫండ్ నుంచి ఒక్క రూపాయి అయినా చనిపోయిన కుటుంబానికి ఇప్పించారా? అంటూ తెలుగు రాష్ట్రాలకు చెందిన బీజేపీ ఎంపీలు బండి సంజయ్, పురందేశ్వరిలను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. తొక్కిసలాట ఘటనలో మహిళా చనిపోతే నాయకురాలైన పురందేశ్వరి కనీసం బాధితురాలి కోసం స్పందించ లేదన్నారు. తాము ఎవరిపై కక్ష సాధింపు చర్యలకు దిగమని ఎంపీ స్పష్టం చేశారు. అయితే ఇమేజ్ పెంచుకోవడానికే కొందరు అల్లు అర్జున్ అంశంపై మాట్లాడుతున్నారంటూ ఆయన కుండబద్దలు కొట్టారు. బీజేపీ హయాంలో అనేక చోట్ల తొక్కిసలాటలు జరిగాయని ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు.

# తప్పు చేసిన వారు తప్పించుకోలేరు..

మొదటి పేజి తరువాయి




జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతాంగానికి అచ్చెన్న శుభాకాంక్షలు తెలిపారు. గత ఐదేళ్లు రైతుకు మద్దతు ధర లేదన్నారు. గత ప్రభుత్వం రైతులకు రూ.1600 కోట్లు బకాయిలు పెట్టిందని.. అవన్నీ తాము వచ్చాక క్లియర్ చేశామని తెలిపారు. ఈ యేడాది పెద్ద ఎత్తున దిగుబడి వచ్చిందన్నారు. రైతు పండించే పంటను కొనుగోలు చేసి నాలుగు గంటల్లో డబ్బులు వేస్తున్నామన్నారు. రైతు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం మెకనైజేషన్‌పై ఒక్క రూపాయి పెట్టలేదని విమర్శించారు. వ్యవసాయంలో డ్రోన్లను కూడా వినియోగించుకునే విధంగా ప్రోత్సహిస్తున్నామన్నారు. వర్షాలకు దెబ్బతిన్న ప్రతి ధాన్యపు గింజా కొంటామని స్పష్టం చేశారు. పల్లె పండగలో భాగంగా గ్రామాల్లో పెద్ద ఎత్తున రోడ్లు వేస్తున్నామన్నారు. ఐదు సంవత్సరాలు వైసీపీ పాలనలో తమపై అక్రమ కేసులు పెట్టారని.. అధికారం కోల్పోయినా వైసీపీ తీరు మారలేదని మండిపడ్డారు. పలాసలో సుపారీ గ్యాంగ్ ద్వారా నాగరాజును హత్య చేయాలని ఆలోచించటం దారుణమన్నారు. జిల్లాలో గతంలో ఇలాంటి సంస్కృతి ఎప్పుడూ లేదన్నారు. దీని వెనుక సూత్రధారులు ఎవరో తేల్చమని పోలీసులను కోరానని తెలిపారు. తప్పు చేసిన వారు తప్పించుకోలేరు అని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

48 గంటల్లోనే డబ్బులు జమ: మంత్రి పార్థసారధి

అమరావతి: జాతీయ రైతుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర రైతాంగానికి రాష్ట్ర గృహనిర్మాణం,సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు పార్థాసారధి శుభాకాంక్షలు తెలిపారు. ఐదేళ్ల రైతు వ్యతిరేక వైసీపీ ప్రభుత్వంలో రాయితీలు లేక, ఎరువులు అందక, సూక్ష్మ సేద్యం, యంత్ర పరికరాలు దూరమై రైతన్నలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతులకు సూక్ష్మ సేద్యం అమలుకు మార్గదర్శకాలు జారీ చేశామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రాయితీపై వ్యవసాయ సామాగ్రి అందించామని.. సహకార సంఘాల్లో రైతులకు ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచామని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 48 గంటలలోపే ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయని మంత్రి పార్థసారధి వెల్లడించారు.

# అడిగినవాళ్లను అదరగొడుతుండు.. ప్రశ్నిస్తే పగబడుతుండు..

ఏడాదిలో తొమ్మిది మత కల్లోలాలు జరిగాయని.. అసెంబ్లీలో ఆరు గ్యారెంటీల గురించి సీఎం చేతులెత్తేశారన్నారు. నమ్మి ఓట్లేస్తే ప్రజలకు గాడిద గుడ్డు మిగిల్చాడని.. ఏడాది లో రూ 1.25 లక్షల కోట్లు అప్పుచేసి కాంట్రాక్టర్ల కు బిల్లులిచ్చి కమిషన్లు తీసుకున్నాడని మండిపడ్డారు. కొత్త పథకాలు ఏమి ఇయ్యలేదని.. ఉన్న పథకాలు బంద్ పెట్టిండని ఆరోపించారు. రైతు భరోసా ఎప్పుడూ ఇస్తావని.. అడిగితె రెండు గంటల ఉపన్యాసమంతా చెత్త అని విమర్శించారు. ఏడాది పాలనలో రైతుబంధు ఇయ్యలే.. యాసంగి రైతుబంధు ఎప్పుడు ఇస్తావో చెప్పు అని అడిగామన్నారు. రైతులందరికీ ఎకరాకు రూ.15వేల రైతుబంధు ఇవ్వాలన్నారు. రైతులు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చుకుంటున్నారన్నారు. కౌలు రైలును సీఎం మోసం చేశాడని మండిపడ్డారు. సీఎం, మంత్రులకు కో ఆర్డినేషన్ లేదన్నారు.

### కోతలు లేకుండా రైతుబంధు ఇవ్వాలి

ఎకరం లోపు భూమి ఉన్న కూలీలుగా గుర్తించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. ప్రతి కూలీకి ఎలాంటి కోతలు లేకుండా రైతు బంధు ఇవ్వాలని.. తిండి పెట్టె రైతులకు తొండి చేసి రైతుబంధును ఎగ్గొట్టేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలను, లీడర్లను నిలదీయాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. కరోనా వచ్చినా కేసీఆర్ రైతుబంధు ఆపలేదన్నారు. రూ.75వేల కోట్ల రైతుబంధు కేసీఆర్ ఇచ్చారన్నారు. సీఎం మెదక్ పర్యటనను స్వాగతిస్తున్నామన్నారు. ఏడుపాయల అమ్మవారి అమ్మవారి దగ్గర ముక్కు నెలకు రాసి ప్రయాచిత్తం చేసుకోవాలని సూచించారు. రుణమాఫీ చేస్తానని మాట తప్పిన రేవంత్ క్షమించమని అడుగాలని.. ముక్కోటి దేవుళ్ల మీద ఒట్టేసి రేవంత్ మాట తప్పిండని విమర్శించారు. మెదక్ జిల్లాలో ఏ ఊరుకైనా వెళ్లి రుణ మాఫీ అయిందా? అని వెళ్లి అడుగుదామని.. రుణమాఫీ అయితే నేను ముక్కు నేలకు రాస్తానన్నారు. ఇవ్వకుంటే నువ్వు రాస్తావా? అంటూ సీఎం రేవంత్‌కు సవాల్ విసిరారు.

### ఏం ముఖం పెట్టుకొని మెదక్‌కు వస్తున్నవ్..

ఏం ముఖం పెట్టుకొని సిగ్గులేకుండా మెదకు వస్తున్నారని సీఎం రేవంత్‌ను హరీశ్‌రావు నిలదీశారు. 2లక్షలపైన ఎక్కువ రుణం ఉన్నవారు డబ్బులు కడితే ఇస్తానని చెప్పి మోసం చేశాడని.. మెదక్ జిల్లాలో ఒక్కరోజే ముగ్గురు రైతులు, ఏడాది పాలనలో నాలుగైదు వందల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ధాన్యం కొనడంలో ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందన్నారు. ధాన్యాన్ని రైతులు దళారులకు అమ్ముకున్నారని.. వడ్లు కొనడంలో చేతగాని ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ధాన్యం అమ్మిన రైతులకు ఇంకా డబ్బులు పడలేదన్నారు. మీడియా సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతి రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే కానీ నడిపేది బీజేపీ..

హైదరాబాద్ : రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసే పనిచేస్తున్నాయని, ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ దాన్ని బీజేపీ పార్టీ నడిపిస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదు చేయడంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని మరోసారి రుజువయ్యిందని స్పష్టం చేశారు. ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి బీజేపీ పెద్దలను కలిసిన తర్వాతే కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసిందని తెలిపారు. "తొలుత సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో బీజేపీ పెద్దలను కలిశారు. ఆ తర్వాత గవర్నర్ కేసు నమోదుకు అనుమతి ఇచ్చారు. తదనంతరం ఏసీబీ కేసు నమోదు చేసిన మరునాడే ఈడీ కేసు నమోదు చేసింది. దీన్ని బట్టి చూస్తే ఆ రెండు పార్టీలు కలిసే పనిచేస్తున్నట్లు స్పష్టమవుతోంది". సోమవారం నాడు ఎమ్మెల్సీ కవిత తెలంగాణ భవన్‌లో మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీలు ఉండకుండా చేయాలన్నది కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి చేస్తున్న కుట్ర అని తెలిపారు. ముఖ్యంగా కేసీఆర్ వంటి బలమైన నాయకులను దెబ్బకొట్టాలని ఆ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని, కానీ వాటికి సాధ్యంకాదని తేల్చిచెప్పారు. కక్షసాధింపులో భాగంగానే కేటీఆర్ పై ఏసీబీ, ఈడీ కేసు నమోదు చేశాయని, ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నందునే కేటీఆర్‌ను టార్గెట్ చేశారని చెప్పారు.

### ప్రతిపక్షాలపై అటాక్ చేయడమే సీఎం పని

రాష్ట్రంలో ప్రతీకార పాలన సాగుతోందని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతీకార పాలనకు తెరలేపారని, ప్రతిపక్షాలపై అటాక్ చేయటమే పనిగా సీఎం లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికే అల్లు అర్జున్ వ్యవహారాన్ని ప్రభుత్వం తెరమీదికి తీసుకొచ్చిందని అన్నారు.

### ప్రభుత్వం నిర్లక్ష్యంగానే 57 మంది పిల్లలు చనిపోయారు..

తెలంగాణలో 10 శాతం కమిషన్ ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. అందరి కోసం కాకుండా.. కొందరి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ ప్రాధాన్యతలు పెద్ద వాళ్లపైనే ఉన్నాయని విమర్శించారు. మెఘా కృష్ణా రెడ్డి వంటి వారి కంపెనీలకు వేల కోట్ల రూపాయల బిల్లులు చెల్లిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్%%% పేదలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలకు మాత్రం నిధులు విడుదల చేయడం లేదని ఎండగట్టారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా విషాహారం తిని గురుకులాల్లో 57 మంది పిల్లలు చనిపోయారని, వారి కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కాకపోవడం వల్ల అనేక మంది రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యాచరణ రూపొందిస్తామని ప్రకటించారు.

### ప్రపంచ బ్యాంక్‌కు తెలంగాణ తాకట్టు..

సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను ప్రపంచ బ్యాంకుకు తాకట్టుపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ బ్యాంకుకు తాకట్టుపెడుతున్నా కమ్యూనిస్టులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. ప్రపంచ బ్యాంకు చీకటి చరిత్ర నేపథ్యంలో పదేళ్ల పాటు ఆ బ్యాంకును కేసీఆర్ తెలంగాణకు దూరంగా ఉంచారని పేర్కొన్నారు.

### భూ భారతితో భద్రత ఉండదు..

భూభారతితో భూభద్రత ఉండదని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. భూభారతి చట్టం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను నాశనం చేస్తున్నదని అన్నారు. భూభారతి తిరోగమన చర్యగా అభివర్ణించారు. ధరణిపై విషప్రచారం చేశారని, ప్రజలు తిరిగి ధరణి వ్యవస్థనే కావాలని ఉద్యమించే పరిస్థితి వస్తుందని తెలిపారు.

### తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసే కుట్ర

తెలంగాణ అస్తిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీసే కుట్ర చేస్తున్నదని, దాన్ని తాము బలంగా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. గ్రామ గ్రామానా ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రతిష్టిస్తామని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఒక కొత్త ప్రాజెక్టు కూడా చేపట్టలేదని విమర్శించారు. ఇప్పటికే నడుస్తున్న ప్రాజెక్టులను కూడా పూర్తిచేయని పరిస్థితి కనిపిస్తోందని అన్నారు. ముఖ్యంగా కొద్దిపాటి నిధులు వెచ్చించి మూడు నాలుగు కిలోమీటర్ల మేర పనులు చేపడితే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ఇప్పటికే నీళ్లు అందేవని వివరించారు. కానీ ప్రాజెక్టును పూర్తి చేయడానికి మాత్రం ప్రభుత్వానికి మనసు రావడంలేదని స్పష్టం చేశారు. పరిమిత నిధులు వెచ్చించడం ద్వారా పూర్తయ్యే ప్రాజెక్టులను కూడా ప్రభుత్వం విస్మరించడం దారుణం అని అన్నారు.

ఒక్కో మహిళకు రూ. 30 వేలు బాకీ

కేంద్ర ప్రభుత్వం నుంచి పుష్కలంగా నిధులు వస్తున్నాయని ప్రభుత్వమే చెబుతుంది కానీ ఒక పైసా కూడా ప్రజలకు చేరడం లేదని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ అమలు చేయడం లేదని, తద్వారా ఒక మహిళకు ప్రభుత్వం రూ. 30000 బాకీ పడిందని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు పేరిట బస్సుల సంఖ్యను తగ్గించారని, తద్వారా మహిళలే కాకుండా విద్యార్థులు కూడా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.

## జిల్లా రైతు విభాగం అధ్యక్షుడిని ఘనంగా సన్మానించిన అభిమానులు




గార్లదిన్నె . **(కదిలించే వార్త) డిసెంబర్ 23 :** అనంతపురం జిల్లా రైతు విభాగం జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా వై.నారాయణ రెడ్డిని ఆయన నివాసంలో సోమవారంవైసీపీ నాయకులు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీకి చేసిన సేవను గుర్తించి తనకు జిల్లా రైతు విభాగం జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధి కోసం రైతుల సమస్యల కోసం ముందుండి పనిచేస్తాననీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీమల శ్రీనివాసులు, సిరివరం సర్పంచ్ జగన్నాథ్ రెడ్డి, జంబులదిన్నె నారపరెడ్డి, కనుంపల్లి సుంకిరెడ్డి, గార్లదిన్నె గట్టు గోవిందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందజేయాలి...

### మెనూలో తేడా వస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు.

### పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



పినపాక **(కదిలించే వార్త) డిసెంబర్ 23 :** ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందజేయాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం పినపాక మండల పర్యటనలో భాగంగా మండల పరిధిలోని ఐలాపురం ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. మధ్యాహ్న భోజన సమయంలో మెనూ పరిశీలించి విద్యార్థులను అడిగి చదువు ఏ విధంగా చెబుతున్నారు ,భోజనం సరిగా పెడుతున్నారా లేదా అని తెలుసుకున్నారు. పాఠశాలలో ఎలాంటి సమస్య సమస్యలు ఉన్న విద్యార్థులు తనకు వెంటనే తెలియజేయాలని సూచించారు. నీటి ట్యాంకులను శుభ్రం చేయాలని, మెనూలో తేడా వస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి, ఉడుముల రవి, సాంబ, కొరసా బాలకృష్ణ, కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా పతినిధులు తోలేం కళ్యాణి, ఈసం భవతి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న మంత్రి.



ధర్మవరం **(కదిలించే వార్త) డిసెంబర్ 23 :** ధర్మవరం పురపాలక సంఘం కార్యాలయంలో బడ్జెట్ ప్రత్యేక సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాచర్ల శ్రీలక్ష్మి తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజెండా మేరకు ధర్మవరం పురపాలక సంఘం 20 24-25 సంవత్సరంలకు సంబంధించి సవరించిన బడ్జెట్ అంచనాలు మరియు 25 26 సంవత్సరమునకు తయారు చేయబడిన బడ్జెట్ అంచనాలు మంత్రి మరియు కౌన్సిల్ సభ్యుల ఆధ్వర్యంలో ఆమోదించారు. 20 24 - 25 సవరణ బడ్జెట్ రూ. 4, 98, 27, 6 0 కాగా 20 25 - 26 సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ రూ. 41,00000 మిగులు బడ్జెట్ కాగా, 2025 - 26 సంవత్సరానికి సంబంధించి రెవెన్యూ రాబడి వసూళ్లు రూ. 49, 32, 55, 287 అలాగే మూలధన వసూళ్లు రూ. 26, 60, 00000 లు, రాబడి ఖర్చు రూ. 45, 15, 92, 410 లు, మూలధన ఖర్చులు రూ. 30, 35, 62, 8 7 7 లను సమావేశంలో ఆమోదించారు. పలువురు వార్డ్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ , మేనేజర్ రాజేశ్వరి బాయి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పురపాలక సంఘంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు మంత్రి మరియు మున్సిపల్ చైర్మన్ చేతుల మీదుగా యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేశారు.



## గొప్ప మేధావి మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు

### పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



పినపాక **(కదిలించే వార్త) డిసెంబర్ 23 :** మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఒక గొప్ప మేధావి అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండలంలోని క్యాంప్ కార్యాలయం (ప్రజా భవన్)లో నిర్వహించిన ప్రధానమంత్రి పివి రావు వర్ధంతి వేడుకలో పాల్గొన్నారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని పీ.వీ.నరసింహారావు కరీంనగర్ సమీపంలోని ఒక చిన్న గ్రామంలో జన్మించారని, పూణేలోని ఫెర్గూసన్ కాలేజీలో, బొంబాయి నాగ్‌పూర్ విశ్వవిద్యాలయాలలో చదువుకున్నాడన్నారు. చివరికి సంస్థ నుండి న్యాయ పట్టా పొంది బ్రిటన్ నుండి స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా రాజకీయాల్లోకి ప్రవేశించి పనిచేశారన్నారు. దేశ ప్రధానిగా ప్రజలకు మెరుగైన సేవలు అందించారని, 14 భాషలలో మాట్లాడగలిగే ఒక గొప్ప మేధావి అని అటువంటి గొప్ప నాయకుడు వర్ధంతి వేడుకలలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ ప్రెసిడెంట్ శివ సైదులు, మణుగూరు మండలం మహిళా అధ్యక్షురాలు సౌజన్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ ఎఫ్ ఐ మణుగూరు మండల నూతన కమిటీ ఎన్నిక



పినపాక **(కదిలించే వార్త) డిసెంబర్ 23 :** ఎస్ఎఫ్ఐ మణుగూరు మండలం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా ఎస్ కే వాహీద్, కార్యదర్శిగా జశ్వంత్, 9 మందితో కార్యదర్శివర్గంను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల విద్యారంగ అభివృద్ధికి చెందిన పలు తీర్మానాలు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి, బాల నరసింహ, కుమార్, అక్షయ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమమే ఊపిరిగా...

### నాటినుండి నేటి వరకు కుటుంబం అంతా

### ఎన్నో కేసులు... ఎన్నో పురస్కారాలు

### ముని కోటి కుటుంబం బి ఆర్ ఎస్ కు అంకితం




పినపాక **(కదిలించే వార్త) డిసెంబర్ 23 :** వారిది పోరాటయోధుల కుటుంబం. ఎప్పుడు తమ కోసం కాకుండా ఎదుటివారి సంతోషం కోసం పోరాడే తత్వం. వారిదే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరుకు చెందిన మునుకోటి వారి కుటుంబం. తెలంగాణ అంటే ప్రాణం. ఉద్యమం ప్రారంభ నుండి తెలంగాణ రాష్ట్రం సాధించేవరకు ఎన్నో పోరాటాలు చేశారు. ఉద్యమమే ఊపిరిగా ముందుకు దూసుకువెళ్ళారు. తండ్రి మునుకోటి రమేష్, తల్లి మునుకోటి ప్రమీల, కుమారుడు మునుకోటి మహేష్ లు నిత్యం రాష్ట్ర సాధనలో తమ వంతు పాత్ర పోషించారు. ఎన్నో లాఠీ దెబ్బలు తిని జైలు పాలయ్యారు. ఉద్యమ సమయంలో వీరుపై ఎన్నో కేసులు నమోదయ్యాయి. అయినా సరే వాటిని లెక్కచేయకుండా తోటి వారిలో ఉద్యమ స్ఫూర్తిని నింపుతూ పోరాడారు.



### కుటుంబ నేపథ్యం...

మునుకోటి ప్రమీల తండ్రి ఓ పోరాట యోధుడు. యూనియన్ కొమరయ్య ఆయన పేరు తెలియని వారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే లేరు. ఆయన వారసు రాలే మునుకోటి ప్రమీల. తన తండ్రి నుండి పోరాట స్ఫూర్తిని అందిపుచ్చుకుంది. తెలంగాణ రాష్ట్ర మహిళా నాయకురాలిగా పనిచేసింది.



ఎన్నో అవార్డులను సైతం తన ఖాతాలో వేసుకుంది. మణుగూరు మండలంలోని పివి కాలనీలో తెలంగాణ తల్లి విగ్రహం, బాంబే కాలనీలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాలను తమ సొంత ఖర్చులతో ఏర్పాటుచేసి అందరి మన్ననలు పొందారు. ఎందరో మంత్రులతో పరిచయాలు ఉన్నా ఈనాడు తమ అధికారాన్ని దుర్వినియోగం చేయకుండా, తమ సొంత ప్రయోజనాలకు వాడుకోకుండా ఎదుటివారికి సాయం చేయడం కోసం మాత్రమే పనిచేసిన గొప్ప మనసున్న కుటుంబం వారిది.

## ప్రతి ఒక్కరికి వినియోగదారుల చట్టంపై అవగాహన అవసరం

### - డాక్టర్ అనితా రెడ్డి

హనుమకొండ జిల్లా,**(కదిలించే వార్త) డిసెంబర్ 23 :** వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల చట్టం-2019, రక్షణ,బాధ్యతల పై అవగాహన కార్యక్రమాలు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు విరివిగా నిర్వహించాలని అన్నారు వినియోగదారుల హక్కుల చట్టం పై పల్లెల నుండి పట్నవాసులవరకు పిల్లల నుండి పెద్దల వరకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు, ప్రతి ఒక్కరూ చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు, చిన్నతనం నుండే వినియోగదారులు మెలుకువలు నేర్చు కోవాలని అన్నారు, ప్రజలను చైతన్యం చేసి ఎవరు మోసపో కుండా చేయడమే తమ లక్ష్యం అని అన్నారు, వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ అవగాహన కార్యక్రమాలల్లో ముందుంటుందని బయట తినే పదార్థాలలో జరిగే మోసాలు ఎలా ఉంటాయి వస్తువులు కొంటే ఏ విధంగా మోస పోతున్నారు అనేది ఉదాహరణ లతో సహ చక్కగా వివరిస్తున్నా మని అలాగే ప్రతి వస్తువు కొన్నప్పుడు బిల్లు, గారంటి కార్డు, వారంటీలను తీసుకోవాలని అప్పుడు మనకు ఏదైనా ఇబ్బందులు ఎదురైనప్పుడు కేసు వేయడానికి ఇవి ఉపయోగపడ తాయని ముఖ్యంగా పిల్లలకు, గ్రామీన వాసులకు వినియోగ దారుల చట్టం పై అవగాహన కల్పించి ప్రజలు మోసపోకుండా చేస్తానని, ఎవరైనా మోసపోతే వారిచే వినియోగ దారుల కోర్టును వినియోగించుకుని ఎలా బయట పడాలో దగ్గర ఉండి కోర్టులో వేయించి న్యాయం చేస్తా మని అన్నారు,చట్టానికి వియోగదారు లకు వారధి వరల్డ్ వైజ్ కన్జ్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ అని డాక్టర్ అనితా తెలిపారు, మోసాలను అరికట్టడం అంటే నేరాలను తగ్గించి, స్వచ్ఛత, నాణ్యత పెంపొందించడమే నని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు వస్తువులు విక్రయిస్తున్నారా? నాసిరకం ఉత్పత్తులు అంటగట్టి సేవాలోపానికి పాల్పడ్డారా? అయితే ఇక నుంచి మీ ఇంటి నుంచే వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేయొచ్చు. కేంద్ర



వినియోగదారుల మంత్రిత్వ శాఖ ఇందు కోసం 'వాట్సప్ చాట్‌బాట్' సేవలను తీసుకొచ్చింది. వాట్సప్ నంబర్ 88000 01915 లో మొదట హాయ్ అని టైప్ చేయాలి. అక్కడి సూచనల ఆధారంగా వివరాలు నమోదు చేస్తే జాతీయ వినియోగదారుల కమిషన్ హెల్ప్‌లైన్‌లో ఫిర్యాదు నమోదవు తుంది. అనంతరం కేసు పరిష్కారం కోసం ఈ వివరాలు ఆయా జిల్లా వినియోగదారుల కమిషన్‌కు పంపుతారు. కేసు పరిష్కారం అయ్యే వరకు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తారు. దీంతో పాటు 1800114000 లేదా 1915 నంబర్‌కు కాల్ చేసి సైతం (ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటల వరకు) ఫిర్యాదు చేయొచ్చునని, ఇంకా సమాచారం లేదా డౌట్స్ ఉంటే తన సెల్ నెంబర్ 9177362072 కు ఫోన్ చేయవచ్చునని డాక్టర్ అనితా రెడ్డి తెలిపారు

## క్రిస్టమస్ పండుగను ను పురస్కరించుకొని పాస్టర్లకు దుస్తులు పంపిణి చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు




వరంగల్ జిల్లా, **(కదిలించే వార్త) డిసెంబర్ 23 :** క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ మమునూర్ (తిమ్మాపూర్) లోని క్యాంప్ కార్యాలయం నందు నేడు ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవ వరంగల్ ఎంపీ,కడియం కావ్య తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాస్టర్లకు (దైవ జనుల) కు దుస్తులు పంపిణి చేసారు,అనంతరం ఎమ్మెల్యే , ఎంపీ కడియం కావ్యతో కలిసి కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులందరికి ముందస్తుగా క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు ...

### ఈ సందర్భంగా కేఆర్ నాగరాజు మాట్లాడుతూ

ప్రతి ఒక్కరూ ప్రేమ, కరుణ, సామరస్య విలువలను కలిగి ఉండాలని కోరారు.సర్వ మానవ సమానత్వం శాంతి, సహనం, ప్రేమ, కరుణ సందేశం అందించి ఆచరించిన క్రీస్తు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలి,నా నియోజకవర్గ దైవజనులకు దైవ సేవకులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను సమృద్ధిగా అందరికీ అందే విధంగా కృషి చేస్తానని అలాగే మీ చిన్న చిన్న సమ్యలను పరిష్కరిస్తానన్నారు. సర్వ మానవ సమానత్వం శాంతి, సహనం, ప్రేమ, కరుణ సందేశం అందించి ఆచరించిన క్రీస్తు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ రకమైన మత విద్వేషాలు, కొట్లాటలు లేని సమాజాన్ని నిర్మించుకోవాలని, మతాలను సమానంగా గౌరవించినప్పుడే ఇది సాధ్యమవుతుందని తెలిపారు, తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలకు సమాన గౌరవం, అన్ని పండుగలకు సమాన గుర్తింపు లభించాలన్నదే తమ అభిమతమన్నారు, దేవుడి కృప వలన ప్రజలందరూ సుఖసంతోశంగా ఉండాలని ప్రతి ఒక్కరు ఎంతో పవిత్రంగా భావించే క్రిస్టమస్ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని అన్నారు, ఆ క్రీస్తు దేవేనలు ఎల్లపుడు మనతో ఉండాలని మీ ఇంట ఆనందాలు నిండాలని కోరుకొంటూ మరొకసారి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియ చేస్తున్నాను అని అన్నారు. అలాగే దైవజనులు పాస్టర్ల మీద ఎవరైనా దాడులు చేస్తే వారి పై కఠిన చర్యలు తీసుకోనే విధంగా కృషి చేస్తూ వారికి అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య, ఏఐసిసి ఎస్సీ సెల్ నాయకులు పులి అనిల్, కార్పొరేటర్స్ ఈదుర్ల అరుణ - విక్టర్, జన్ను శీభరాణి - అనిల్, మిషన్ ఇండియా డైరెక్టర్ ప్రేమ్జిత్ గారు, వర్ధన్నపేట నియోజకవర్గ పాస్టర్ చైర్మన్ బిషపు జన్ను ఎర్మియా, నియోజకవర్గ అధ్యక్షుడు రేవ. అశోక్ పాల్, మండల పాస్టర్ల అధ్యక్షులు నియోజకవర్గ పరిధిలోని దైవజనులు, మరియు నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామ డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువత రాజకీయాల్లో రాణించాలి

### - బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



వరంగల్ జిల్లా, **(కదిలించే వార్త) డిసెంబర్ 23 :** నర్సంపేటలో బిజెపి చేన్నరావుపేట మండల అధ్యక్షులు దుంక దువ్వ రంజిత్ గారి ఆధ్వర్యంలో చెరువుకొమ్ము తండ, ఎల్లాయిగూడెం నుండి యువకులు పాల్తీయ శశిందర్, భూక్యా రాజు, జరుపుల రవి మరియు బోడ శ్రీనివాస్ గార్లు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బిజెపి కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ యువత కూడా రాజకీయాల్లో రాణించాలని తెలియజేశారు, రాజకీయాల్లో యువతకు భారతీయ జనతా పార్టీ పెద్దపీట వేస్తుందని తెలియజేశారు, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరపున యువతకే పెద్ద ప్రాధాన్యత వేసి మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, యువమోర్చా నాయకులు అబ్బరబోయిన రాజు, భూక్య సుధాకర్, పడిదం హరికృష్ణ, రాజ్ గోపాల్ యువమోర్చా నాయకులు పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి సెల్ ఫోను అప్పగించిన నల్లబెల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్



వరంగల్ జిల్లా, **(కదిలించే వార్త) డిసెంబర్ 23 :** నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన ఎండి,తాజుద్దిన్ గారు శనివారం తన సెల్ ఫోన్ ను పోగొట్టుకోవడం జరిగింది ఆదివారం రోజు ఉదయం అతని పోను ట్రేస్ చేసి అతనికి అప్పగించటం జరిగింది. అలాగే మండల ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు ఇవ్వగలరు తక్షణమే మీ యొక్క సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఎల్లవేళలా మీ అందుబాటులో ఉంటానని నల్లబెల్లి ఎస్సై గోవర్ధన్ తెలుపడం జరిగింది.

## తెలంగాణ ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని శ్రీ పీవీ నరసింహారావు 20 వ వర్ధంతి పురస్కరించుకొని, నివాళులర్పించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హనుమకొండ జిల్లా, **(కదిలించే వార్త) డిసెంబర్ 23 :** హనుమకొండ వరంగల్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే మరియు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి , వరంగల్ ఎంపీ కడియం కావ్య , వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్న గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,అనంతరం హనుమకొండ బస్టాండ్ సమీపంలోని ఉన్న మాజీ ప్రధాని బహుభాషావేత్త, రచయిత పీవీ నరసింహారావు విగ్రహానికి ఎమ్మెల్యే , ఎంపీ, జిల్లా అధ్యక్షురాలు కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.



అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు మాట్లాడుతూ, ఒక న్యాయవాది, భారతదేశానికి తొమ్మిదవ ప్రధానమంత్రిగా 1991 నుంచి 1996 దాకా పనిచేశాడు, ఈయన బహుభాషావేత్త, రచయిత కూడా. ఈ పదవిని అధిష్టించిన మొదటి దాక్షిణాత్యుడు, ఒకే ఒక్క తెలుగువాడు. భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజంవేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనతను సొంతం చేసుకున్న వ్యక్తి పి.వి నరసింహారావు , అదే సమయంలో దేశ లౌకిక విధానమునకు సంబంధించిన బాబ్రీ మసీదు కూల్చివేత కూడా ఆయన ప్రధానమంత్రిగా ఉన్నపుడు జరిగింది. 1957 లో శాసనసభ్యుడిగా రాజకీయజీవితం ఆరంభించిన పి.వి రాష్ట్రమంత్రిగా, ముఖ్యమంత్రి గానే కాకుండా కేంద్ర రాజకీయాలలో కూడా ప్రవేశించి ప్రధానమంత్రి పదవిని చేపట్టాడు. కాంగ్రెస్ నేతృత్వంలో తగిన సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని పూర్తికాలం పాటు నడిపించడం ఆయన కార్య దక్షతకి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీటి కుంటలో మునిగి కాడెద్దు మృతి



మహబూబాబాద్ జిల్లా ,(కదిలించే వార్త) డిసెంబర్ 23 : కురవి మండలం కందికొండకు చెందిన నాగుల కుంటలో సోమవారం తుడుసు వీరన్న అనే రైతుకు చెందిన రెండు పశువులు ప్రమాదవశాత్తు కొమ్ములకు చుట్టిన తాడుతో నీళ్లలోకి వెళ్లి చిక్కుకొని మృతి చెందాయి. వీటి విలువ 2 లక్షలుగా ఉంటుందని తనను ప్రభుత్వం ఆదుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూగజీవాలను చూసి కన్నీళ్లు పెట్టుకున్నారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




భూపాలపల్లి జిల్లా,(కదిలించే వార్త) డిసెంబర్ 23 : గణపురం మండలం,క్రీడల్లో గెలుపోటములు సహజం అని, ఓటమి చెందిన క్రీడాకారులు నిరుత్సాహానికి గురికాకుండా గెలుపొందేందుకు కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం గణపురం మండలం సీతారాంపూర్ గ్రామంలో గ్రామానికి చెందిన వన్ వర్డ్ వన్ యూనియన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ ఉమ్మడి జిల్లా స్థాయి సీతరాంపూర్ షటిల్ ప్రీమియర్ లీగ్ సీజన్ - 2 టోర్నమెంట్ ముగింపు, బహుమతుల అందజేత కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన విన్నర్ టీం కు రూ.10 వేలు, రన్నర్ టీం కు రూ.5 వేల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని అన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యతమిస్తుందని ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# 10% రిజర్వేషన్ వల్ల ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు మైనార్టీ వర్గాలకు అన్యాయంపై....!

ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ :- స్వేరోస్ రాష్ట్ర కో కన్వీనర్ పుల్ల కిషన్ మరియు స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు వీరయ్య



హనుమకొండ జిల్లా, (కదిలించే వార్త) డిసెంబర్ 23 : స్వేరోస్ రాష్ట్ర కో కన్వీనర్ పుల్లా కిషన్ మరియు స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు వీరయ్య గారు మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన కాకతీయ యూనివర్సిటీ జాఫర్ నిజాం హాల్ లో ఎల్తూరి సాయికుమార్ ఆధ్వర్యంలో జరగబోయే 10% రిజర్వేషన్ వల్ల మరియు వర్గాలకు అన్యాయంపై స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రౌండ్ టేబుల్ సమావేశాన్ని విద్యార్థులు, మేధావులు మరియు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా ప్రస్తుతం 10% రిజర్వేషన్ ద్వారా కేంద్రము మరియు రాష్ట్ర ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో ఓబీసీ ,ఎస్సీ ,ఎస్టీ మరియు మైనార్టీ విద్యార్థులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా అగ్రవర్ణాలకు ఉన్నది రెండు శాతం ప్రజలు వారికి మాత్రం రిజర్వేషన్లు 10% ఇవ్వడం వల్ల ఉద్యోగాల్లో ఓబిసి, ఎస్సీ ,ఎస్టీ మరియు మైనారిటీ విద్యార్థుల కంటే తక్కువ ర్యాంకులు సాధించినప్పటికీ వారికే ఉద్యోగాలు దక్కుతున్నాయి కాబట్టి బడుగు బలహీన వర్గాలు అయినటువంటి ఎస్సీ, ఎస్టీ , ఓబిసి మరియు మైనారిటీ వర్గాల ప్రజలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది కావున అగ్రవర్ణాలు ఎంతమంది ఉన్నారో అంతే రిజర్వేషన్ కల్పించాలని మా యొక్క డిమాండ్ చేస్తున్నాం.

# వై.యస్.ఆర్.సీ.పీ "పోరు బాట" ర్యాలీకి సంబంధించి పోస్టర్లు ఆవిష్కరన.

-అనంత వెంకటరామిరెడ్డి, బోయ గిరిజమ్మ.



అనంతపురం (కదిలించే వార్త) డిసెంబర్ 23 : అనంతపురం నగరంలోనిస్థానిక రెండవ రోడ్డు లోని వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కరెంట్ చార్జీల పెంపుపై నిరసనగా ఈనెల 27వ తేదీన నిర్వహించనున్న "కరెంటు చార్జీల బాదుడుపై వై.యస్.ఆర్.సీ.పీ పోరు బాట" ర్యాలీకి సంబంధించి పోస్టర్లు ఆవిష్కరణ కార్యక్రమంలో వై.యస్.ఆర్.సీ.పీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి, ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కరెంటు చార్జీల పేరుతో సామాన్యుల నుండి నుండి వేల కోట్లు బాదుతున్నారని, గృహ వినియోగదారులపై రూ.15,485.36 కోట్ల చార్జీలు వెనక్కి తీసుకోవాలని, ఎస్సీ,ఎస్టీలకు 200 యూనిట్ల



ఉచిత విద్యుత్ ను కొనసా గించాలని, ఎన్నికల సమయంలో కరెంటు చార్జీలు పెంపును నిలిపివేస్తాం అనే హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ, ప్రజల తరపున డిసెంబర్ 27 వ తేదీన ప్రజలతో కలిసి ర్యాలీగా వెళ్లి విద్యుత్ శాఖ సూపరింటెండ్ ఇంజనీర్ వారికి వినతిపత్రం సమర్పించడం జరుగుతుందని, ఈ ర్యాలీకి ప్రజలు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, అనంతపురము నగర పాలక సంస్థ మేయరు, డిప్యూటి మేయర్లు, కార్పొరేటర్లు, వై.యస్.ఆర్.సీ.పీ అనుభంద విభాగాల అధ్యక్షులు, వై.యస్.ఆర్.సీ.పీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొన్న

-జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్,



పుట్టపర్తి (కదిలించే వార్త) డిసెంబర్ 23 : శ్రీసత్య సాయి జిల్లా పుట్టపర్తి కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ సారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, డిపిఓ సమంత, డి ఆర్ డి ఏ పి డి నరసయ్య, హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థికపరమైనవి తప్ప మిగిలిన వినతులన్నిటికీ సరైన పరిష్కారం చూపాలి.

-పిజి ఆర్ ఎస్, గ్రామ సభలలో వచ్చిన వినతులను అప్లోడ్ చేయాలి.

-కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి, (కదిలించే వార్త) డిసెంబర్ 23 : పిజి ఆర్ ఎస్, గ్రామ సభలలో వచ్చిన ప్రజల నుంచి నుంచి వినతులను అప్లోడ్ చేయాలిని కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు రెవెన్యూ అంశాలపై సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డి ఆర్ ఓ విజయ సారధి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పలు భూ సమస్యలపై అత్యధికంగా ఫిర్యాదులు వచ్చుచున్నాయని తెలిపారు, అత్యధికంగా పెనుగొండ డివిజన్లో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాటిని పరిష్కరించవలసిన బాధ్యత రెవిన్యూ సిబ్బందిపై ఉన్నదని హెచ్చరించారు. వినతులకు పరిష్కారం పంపే ముందు పిటిషనర్ తో మాట్లాడాలి ఆర్థికపరమైన , కోర్ట్ కేసులకు సంబంధించిన వినతులకు తప్ప మిగిలిన అన్ని వినతులకు సరైన పరిష్కారాన్ని చూపాలని, ప్రతి వినతికి నాణ్యమైన సమాధానం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారుఅర్జీదారు సంతృప్తి చెందినట్లు సమాధానం ఉండాలని తెలిపారు. పని జరిగిన తర్వాతనే అర్జీ ను డిస్పోజ్ చేయాలనీ, తప్పుడు ఎండార్స్మెంట్ వేసినా, తప్పుడు ఫోన్ నెంబర్లను ఇచ్చినా , సంబంధం లేని సమాధానాలు ఇచ్చినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అర్జీ డిస్పోజ్ అయ్యేవరకూ పర్యవేక్షించడం చేస్తుందన్నారు. తప్పుడు సమాధానాలు ఇవ్వకుండా తనిఖీ చెయడం , తప్పుడు ఎండార్స్మెంట్ వేస్తే రీ ఓపెన్ చేసి తిరిగి ఆ శాఖ కు పంపడం , అర్జీదారు సంతృప్తి చెందేలా సమాధానాలు ఇవ్వడం లో సహకరించడం, సలహాలు ఇవ్వడం వంటి విధులు చేయాలన్నారు.

**ఆయా డివిజన్లలో అర్జీదారులకోసం ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలి :**




అర్జీలను అందజేయడానికి వచ్చే వారి కోసం సోమవారం ప్రత్యేకంగా కుర్చీలను ఏర్పాటు చేసారు. అర్జీ దారులను గౌరవించాలని, వారికీ తాగు నీరు, కుర్చీలు , షెల్టర్ వంటివి సమకూర్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆదేసించి యున్నారని, వారి ఆదేశాల మేరకు అర్జీదరుల కోసం ప్రత్యేకంగా కుర్చీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రీ సర్వే, అన్ని మున్సిపాలిటీలలో రైతు బజార్లు ఏర్పాటు చేయుట, లోకాయుక్త కేసులు, ఎస్సీ ,ఎస్టీ , మహిళా కమిషన్ నుంచే వినతలు, సంబంది పలు అంశాలపై సమీక్షించారుఅంతకు ముందు జె.సి మాట్లాడుతూ రీ ఓపెన్ కేసుల విషయం లో రీ ఓపెన్ అవడానికి గల కారణాలను రాయాలని తెలిపారు. రీ ఓపెన్ అయిన వాటికీ కూడా సంతృప్తి చెందని సమాధానాలు ఇస్తున్నారని, అధికారులు ఈ విషయం లో జాగ్రత్త గా వ్యవహరించాలని ఆదేశించారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని,పౌరుల ఇంటి వద్దకు తీసుకెళ్లడం.

**-'ప్రశాసన్ గావ్ కీ ఒరే' ప్రచారం ద్వారా పరిపాలనను అట్టడుగు స్థాయికి తీసుకెళ్లడం.**

**-జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

పుట్టపర్తి, (కదిలించే వార్త) డిసెంబర్ 23 :ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని పౌరుల ఇంటి వద్దకు తీసుకెళ్లడం ప్రశాసన్ గావ్ కీ ఒరే' కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు సోమవారం స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో గ్రామాల వైపు పరిపాలన 2024 అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ్ సారధి, డిపిఓ సమత తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రశాసన్ గావ్ కీ ఒరే' కార్యక్రమం ద్వారా ప్రజల ఫిర్యాదుల పరిష్కారం మరియు సేవా డెలివరీని మెరుగుపరచడం కోసం దేశవ్యాప్తంగా ప్రచారం 19 నుండి 24 డిసెంబర్, 2024 వరకు భారతదేశంలోని అన్ని జిల్లాలు, రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతుంది. తెలిపారు గుడ్ గవర్నెన్స్ పద్ధతులు మరియు వ్యాప్తి యొక్క సంకలనం మరియు వాటిని పోర్టల్లో అవసరమైన చిత్రంతో పాటు భాగస్వామ్యం చేయాలి




**ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై విజయ కథనాలు ప్రజలకు తెలియజేయాలి**

సుశాసన్ సప్తా 2024లో భాగంగా, "ప్రశాసన్ గావ్ కీ ఒరే" దేశవ్యాప్తంగా డిసెంబర్ 19-24, 2024 వరకు 700 జిల్లాల్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కారం మరియు సేవా డెలివరీని మెరుగుపరచకో సదేశవ్యాప్తంగా శిబిరాలు నిర్వహించచున్నారని తెలిపారు.ప్రశాసన్ గావ్ కి ఒరే క్యాంపెయిన్ 2024" సేవలను డోర్ స్టెప్ డెలివరీ మరియు ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి భారతదేశం యొక్క అతిపెద్ద ప్రచారం ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పుష్ప సినిమా పై మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు

స్మగ్లర్ హీరో అంటే అదేం సినిమా?

కేంద్రం అవార్డులు ఇవ్వడం దేనికి సంకేతం..?

జై భీమ్ లాంటి సినివామాలకు అవార్డులు రావడం లేదు

మానవతా దృక్పథం ఉన్న సినిమాలు రావాలి



ములుగు జిల్లా (కదిలించే వార్త) డిసెంబర్ 23 : అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప సినిమాపై మంత్రి సీతక్క సోమవారం మీడియాతో కలిసి సంచలన వ్యాఖ్యలు చేశారు. జై బీమ్ లాంటి సందేశాత్మక సినిమాలకు అవార్డులు రావడం లేదని ఆవేదన వ్యక్తం. చేశారు. అలాంటి చిత్రాలకు ప్రోత్సాహకాలు సైతం లేవన్నారు. కానీ ఒక స్మగ్లర్.. పోలీస్ దుస్తులు విప్పి నిలబెట్టి.. పోలీస్ స్టేషన్ ను కొన్న సినిమాలకు మాత్రం కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇవ్వడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. స్మగ్లర్ హీరో అంటే అదేం సినిమా? అని మంత్రి సీతక్క ప్రశ్నించారు. స్మగ్లర్ హీరో స్మగ్లింగ్ కట్టడి చేసే పోలీస్, విలన్ ఎలా అవుతాడని మంత్రి సీతక్క సందేహం వ్యక్తం చేశారు. అయితే సందేశాత్మక సినిమాలు తీస్తే, ప్రజలు స్వాగతిస్తారని ఆమె స్పష్టం చేశారు. రెండు హత్యలు చేసిన నేరస్థుడు మహారాష్ట్రలో పుష్ప 2 సినిమా చూస్తూ దొరికిపోయాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇలాంటి సినిమాలు నేర ప్రవృత్తిని పెంచేలా ఉన్నాయని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. అయినా మానవతా దృక్పథం ఉన్న సినిమాలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉ ందన్నారు. మతాలు, కులాలు ముఖ్యం కాదని.. మనిషికి ఉండవలసింది మానవత్వమని సీతక్క స్పష్టం చేశారు. మానవత్వం ఉన్న సినిమాలకు ప్రోత్సాహం అందించాలని.

# కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ని సన్మానించిన



తనకల్లు (కదిలించే వార్త) డిసెంబర్ 23 : ఇమామ్,మౌజన్ లు ముస్లిం మత పెద్దలు తనకల్లు డిసెంబర్ 23 ఆంధ్ర రేఖ ప్రతినిది గత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వము ఇమామ్, మౌజన్ లకు గౌరవవేతనలు ఇవ్వకుండా పెడ్డింగ్ లో ఉన్న వేతనాలు ఇమామ్కు రూ.10,000.. మౌజన్కు రూ.5,000 వేతనం చెల్లించేందుకు ఉత్తర్వులు జారీ చేయడంతో మైనారిటీల ఆత్మబంధువు ముఖ్యమంత్రి చంద్రబాబు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ .రాష్ట్ర ప్రభుత్వం ఇమాం ,మౌజన్ లకు వేతనాలు జారీ చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీ కృతజ్ఞతలు తెలియ చేస్తూ కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ని ఆయన కార్యాలయంలో కలిసి దుశ్శలవతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన ఇమామ్ మౌజన్ కౌన్సిల్ సభ్యులు కదిరి హెరిడిటి ప్రభుత్వ ఖాజీ అన్సర్ బాషా,ఖాజీ మన్నాన్, హాఫిజ్ అక్రమ్, హాఫిజ్ షకీల్, కదిరి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, తదితరులు ఇమామ్,మౌజన్ లు పాల్గొన్నారు

# మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కు వినతి పత్రాన్ని అందించిన ఎమ్మెల్సీ



పులివెందుల (కదిలించే వార్త) డిసెంబర్ 23 : పులివెందుల మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయవలెనని కోరుతూ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ మంత్రి నారాయణ కు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారితో వివరిస్తూ పులివెందుల మునిసిపాలిటీలో అనేక ప్రాంతాలలో సరియైన డ్రైనేజీ, సిమెంటు రోడ్లు, త్రాగునీటి సరఫరా సరిగ్గా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 2019 - 24 మధ్య కాలంలో ఆ నియోజకవర్గానికి చెందిన శాసనసభ్యుడే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నా సరియైన అభివృద్ధికి నోచుకోలేదు. నిధులు మంజూరు చేసినా పనులు చేయడంలో యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందింది. అనేక పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి, కొన్ని ప్రారంభం కూడా కాలేదని మనవి చేయడమే మనగా పులివెందుల మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి పనులు చేయడానికి అత్యవసరంగా ఐదు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయవలెనని కోరుచున్నామని తెలియజేశారు. ఈ విషయాలపై మంత్రి సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి సిఫారసు చేసి తొందర్లోనే మున్సిపాలిటీ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు

# విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండండి.

-విద్యార్థి దశలో చదువు, మీ లక్ష్యాలు మాత్రమే కనిపించాలి

-విద్యార్థినిలకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

-రామగిరి కస్తూరిబా బాలికల పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు

-పాఠశాలలో సమస్యల్ని పరిష్కారిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే సునీత





రామగిరి (కదిలించే వార్త) డిసెంబర్ 23 : విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండి.. మంచి నడవడికతో ముందుకెళ్లాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాల మరియు జూనియర్ కళాశాల విద్యార్థినులతో కలసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి విద్యార్థినిలకు తినిపించారు. అనంతరం పాఠశాల మొత్తం ఆమె పరిశీలించారు. ఇంటర్ వరకు ఇక్కడ తరగతులు ఉండటంతో వారితో ప్రత్యేకంగా మాట్లాడారు. విద్యార్థినిల నుంచి తెలుసుకున్న కొన్ని అంశాల





గురించి ఆమె కొన్ని సూచనలు చేశారు. వాటర్ ప్లాంట్ పాడైందని.. మరమ్మతులు చేయించమని విజ్ఞప్తి చేయగా.. ఒక్క రోజులోనే ప్లాంట్ రిపేర్ చేయించి ఇస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఆట స్థలం లేదని అక్కడున్న సిబ్బంది, విద్యార్థులు చెప్పగా.. మండలం రెవెన్యూ అధికారితో మాట్లాడి అనువైన స్థలం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థినిల మధ్య క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇటీవల కొంత మంది సెల్ ఫోన్లు చూసి చెడు దోవ పడుతున్నారని.. ఇది ఎంత మాత్రం సరికాదన్నారు. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో మిమ్మల్ని చదివిస్తున్నారని.. దానిని వమ్ము చేసుకోవద్దన్నారు. చదువు విలువ ఏంటన్నది అది కోల్పోతేనే తెలుస్తుందన్నారు. అందుకే ప్రతి ఒ?క్కరూ తమ జీవితంలో ఒక లక్ష్యాన్ని పెట్టుకుని అందుకనుగుణంగా ముందుకెళ్లాలని ఎమ్మెల్యే సునీత సూచించారు....

# దేశానికి వెన్నెముకగా నిలిచేవాడు రైతన్న



పులివెందుల (కదిలించే వార్త) డిసెంబర్ 23 : రైతన్నలు దేశానికి వెన్నెముకగా నిలుస్తారని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు పైడిపల్లి కిషోర్ అన్నారు. సోమవారం ఆయన స్థానిక ఎస్పీఎఫ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేడు జాతీయ రైతు దినోత్సవం అని ప్రతి సంవత్సరం డిసెంబర్ 23 వ తారీఖున నిర్వహిస్తారని,వ్యవసాయం పెరిగిన సాయం మరవనివాడు పొలంలో నడుము వంచి దేశానికి వెన్నెముకగా నిలిచేవాడు రైతన్నఅని అంతేగాక భారతదేశ ఐదవ ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ రైతు దినోత్సవం జరుపుకుంటారన్నారు.చౌదరి చరణ్ సింగ్ చేసిన అనేక ఉద్యమాల వల్ల జమీందారీ చట్టం రద్దయి కౌలుదారి చట్టం అమలులోకి వచ్చిందన్నారు.రైతులకు బ్యాంకు రుణాలు ఇచ్చే విధంగా ప్రవేశపెట్టబడింది రైతు గురించి వ్యవసాయం గురించి ఆలోచించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన చరణ్ సింగ్ సేవలకు గుర్తుగా ప్రభుత్వం చరణ్ సింగ్ జన్మదినోత్సవాన్ని రైతు దినోత్సవం గా ప్రకటించిందన్నారు.అలాగే చరణ్ సింగ్ మూడవ వర్ధంతి సందర్భంగా 1990మే 29వ తారీఖున భారత ప్రభుత్వం చరణ్ సింగ్ చిత్రంతో తపాలా బిల్లును కూడా ఏర్పాటు చేసిందన్నారు.అంతేగాక రైతు దినోత్సవ సందర్భంగా వ్యవసాయ రంగంపై చర్చలు సదస్సులు క్విజ్ పోటీలు శిక్షణ శిబిరాలు ఎగ్జిబిషన్ వంటి కార్యక్రమాలు చేస్తే బాగుంటుందని తెలియ చేశారు. అంతేగాక వ్యవసాయం అనే పదంలోనే సాయం ఉంది అగ్రికల్చర్ అనే పదంలోనే కల్చర్ ఉంది అన్నదాత సుఖీభవ అని పైడిపల్లి కిషోర్ తెలియజేశారు.

# ఓటు హక్కును నమోదు చేసుకోవాలి




పులివెందుల (కదిలించే వార్త) డిసెంబర్ 23 : పద్దెనిమిది ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసు కోవాలని తహసిల్దార్ నజీర్ అహ్మద్ విద్యార్థులకు సూచించారు. సోమవారం స్థానిక జేఎన్టీయూ కళాశాలలో స్విప్ కార్యక్రమం లో భాగంగా తాసిల్దార్ నజీర్ అహ్మద్ విద్యార్థినీ విద్యార్థులకు ఓటు హక్కు నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తి ఒక ఓటుకు మాత్రమే ఉందని కావున 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆయన విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ శేష మహేశ్వరమ్మ, ఆర్ ఐ షేక్షావల్లి, అధ్యాపకులు, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తోడిమె నాగిరెడ్డి జ్ఞాపకార్ధం అన్నదానం

## నూతన భవన నిర్మాణానికి 5,116/- విరాళం



పులివెందుల (కదిలించే వార్త) డిసెంబర్ 23 : పులివెందుల పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు తొడిమె నాగిరెడ్డి 13 వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు ఎన్ఆర్ఐ రాఘవేంద్ర రెడ్డి వీర నారాయణ స్వామి అంధుల ఆశ్రమం , దీన బంధు ఆశ్రమంలలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణం కొరకు 5,116 రూపాయలు మొత్తాన్ని చంద్ర ఓబుల్ రెడ్డి, రఘునాథ రెడ్డి ల చేతులమీదుగా సేవాసమితి అధ్యక్షులు రాజు కి అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ విశ్రాంత ఉపాధ్యాయులు తొడిమె నాగిరెడ్డి ఆయన ఉపాధ్యాయ వృత్తి లో ఉంటూ ఆయన సేవలు విద్యార్థులకు గాని, సామాజిక హితమైన ఎంతగానో కృషి చేసిన కార్యక్రమాల సేవలను కొనియాడారు. తండ్రి బాటలోనే తనయుడు రాఘవేంద్ర రెడ్డి అమెరికా లో ఉంటూ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రతి ఏడాది సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు. అలాగే సందర్భం ఏదైనా భవన నిర్మాణం కొరకు విరాళం అందజేయదలచుకున్న వారు 9966509364 కి సమాచారం అందించవచ్చు అని 20 వేల రూపాయలు ఆపై విరాళాలు అందించిన వారి పేర్లు శాశ్వత శిలా ఫలకాలపై ముద్రించడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా విరాళం అందించిన ఎన్ఆర్ఐ రాఘవేంద్ర రెడ్డి కి రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నాగభూషణ రెడ్డి, విశ్రాంత ఆర్మీ శ్రీనివాస్ రెడ్డి,పుల్లయ్య, స్టూడియో రాము,తులసి రెడ్డి,శ్రీదేవి,వాణి సుబ్బారెడ్డి, భార్గవ రెడ్డి, పద్మనాభ రెడ్డి, ఆశ్రమాల నిర్వాహకులు రామ్ మోహన్, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమైనది

## జర్నలిస్ట్ లకు క్రీడలు అవసరం యం.పి అవినాష్ రెడ్డి




పులివెందుల (కదిలించే వార్త) డిసెంబర్ 23 : నిత్యం సంఘర్షణ తో కూడిన వృత్తిలో ఉన్న జర్నలిస్ట్ లకు మానసిక ప్రశాంతత కోసం క్రీడలు అన్ని విధాలుగా ఉపయోగపడతాయని, జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి అన్నారు. సోమవారం పులివెందుల పట్టణంలోని ఆర్.అండ్.బి అతిథి గృహం లో జరిగిన జేశాప్ కడప జిల్లా మహాసభ కు ముఖ్య అథిది గా హాజరయ్యారు. భూమిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి అద్యక్షత జరిగిన సమావేషం లో ఆయన మాట్లాడుతూ జిల్లా లో జరిగే జర్నలిస్ట్ క్రీడా కార్యక్రమాలకు తాను , వైసిపి పార్టీ నాయకత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడానికి ముందుంటామని ఆయన అన్నారు.యూనియన్ లకు అతీతంగా జేశాప్ క్రీడా జర్నలిస్ట్ లకు వేదిక గా ఉండటం అభినందనీయమన్నారు. అనంతరం శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్ట్ లకు రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ లు నిర్వహించిన సందర్భంలో వైయస్ అవినాష్ రెడ్డి పాత్ర మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమం లో పులివెందుల మున్సిపల్ ఛైర్మెన్ వరప్రసాద్ , మాజీ మార్కెట్ కమిటి ఛైర్మెన్ చిన్నప్ప , హాల్ గంగాధర్ రెడ్డి , కౌన్సిలర్ కిషోర్ తో పాటు జేశాప్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

### జేశాప్ నూతన కమిటి ఎన్నిక

జేశాప్ కడప జిల్లా నూతన కమిటి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల పరిశీలకులుగా అనంతపురం జిల్లా వెంకటరెడ్డి వ్యవహరించారు. ప్రధాన కార్యదర్శి విజయ్ చేతుల మీదుగా సభ్యత్వ నమోదు ను ప్రారంబించారు.

## క్రిస్మస్ సందర్భంగా శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు



పులివెందుల(కదిలించే వార్త) డిసెంబర్ 23 : పట్టణంలోని శిల్పారామంలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా బుధవారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శిల్పారామ పరిపాలనాధికారి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు విజయవాడ ఎక్సలెంట్ ఇనిస్టిట్యూట్ వారి నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ వారి చిన్నరులచే చిట్టి డ్యాన్స్ మాస్టర్ అధ్వర్యంలో శాస్త్రీయ, జానపద మరియు ఆధునిక మొదలగు నృత్య ప్రదర్శనలు ప్రదర్శించబడతాయని ఆయన తెలిపారు. అలాగే వైయస్ఆర్ ఉల్లిమెల్ల లేక్ ఫ్రంట్లో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా రామంజి జ్యువెలర్స్, పి ఎస్ వి జ్యువెలర్స్,డికె సావర్కర్ ట్రావెల్స్ వారి సౌజన్యంతో శ్రీ సూర్య, సూర్య డ్యాన్స్ అకాడమీ, మదనపల్లి వారి శిష్య బృందంచే జానపద,వెస్ట్రన్ నృత్య ప్రదర్శన తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, కావున పులివెందుల పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చెయ్యాలని ఆయన కోరారు.

## సి ఎస్ ఐ,చర్చి నందు సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు.... అంబికా లక్ష్మి నారాయణ.






అనంతపురం(కదిలించే వార్త) డిసెంబర్ 23 : అనంతపురం నగరంలోని,అరవింద్ నగర్, సి ఎస్ ఐ,చర్చి నందు సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మి నారాయణ. ఈ కార్యక్రమం లో అనంతపురం అర్బన్ శాసన సభ్యులు దగ్గుబాటి ప్రసాద్, అనంతపురం ఇంచార్జి కలెక్టర్ శివనారాయణ శర్మ , జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ , క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు స్వామి దాసు ,అనంతపురం టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, మాజీ మంత్రి శమంతక మణి డిప్యూటీ మేయర్,కోగటం విజయ భాస్కర్ రెడ్డి , ఆర్డీఓ కేశవ నాయుడు , డి ఆర్ ఓ మల్లోల,అనంతపురం అర్బన్ తహసీల్దార్ శ్రీ హరి కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## తంబాపురం గ్రామానికి చెందిన రమణారెడ్డి తోటలో గుర్తు తెలియని వ్యక్తులు, 32 చీని చెట్లు నరికివేత.





ధర్మవరం (కదిలించే వార్త) డిసెంబర్ 23 : ధర్మవరం( రూరల్ )బత్తలపల్లి మండలం,తంబాపురం గ్రామానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త రమణారెడ్డి తోటలోని 32 చీని చెట్లను గుర్తు తెలియని దుండగులు ఆదివారం రాత్రి నరికి వేశారు.విషయం తెలుసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తంబాపురం గ్రామానికి విచ్చేసి రమణారెడ్డిని పరామర్శించి వారి పంటలో నరికివేతకు గురైన చీని చెట్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ 2 నెలల క్రిందట కూడా ఇదే రమణ రెడ్డి తోటలో 43 చీనీ చెట్లను నరికి వేశారని మొత్తం మీద 75 చెట్లను నరికి వేశారని ఈ చెట్లను నరికివేసే సంస్కృతి మంచిది కాదని రమణారెడ్డి గత 3 సంవత్సరాల నుండి ఎంతో కష్టంతో చీని చెట్లను సాగు చేస్తున్న క్రమంలో దుండగులు ఇలా నాశనం చేయడం సరికాదని అది ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని ఎవరైతే గుర్తు తెలియని దుండగులు ఉన్నారో వారిని కచ్చితంగా పట్టుకొని చట్టబద్ధంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని బత్తలపల్లి సి ఐ,ప్రభాకర్ ని కోరారు. తప్పకుండా నిందితులను పట్టుకొని చట్టపరంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం చిలకం మధుసూదన్ రెడ్డి రమణారెడ్డి ఇంటికి విచ్చేసి వారి కుటుంబానికి జనసేన పార్టీ, నేను ఎప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# బీసీలపై సీఎం చంద్రబాబు వరాల జల్లు.

-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

-ప్రీ, పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్పులకు రూ.254.48 కోట్లు :

-బీసీ హాస్టల్ విద్యార్థులకు రూ.155.32 కోట్ల అదనపు చెల్లింపు

-డైట్ బిల్లులకు రూ.45.52 కోట్లు:

-కాస్మోటిక్ ఛార్జీల కింద రూ.21.60 కోట్లు:

-అమరావతిలో 5 ఎకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు:

-104 హాస్టళ్లలో ఎస్సార్ శంకరన్ రిసోర్సు సెంటర్ల ఏర్పాటు:

-అసంపూర్తిగా నిలిచిన 5 బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లకు రూ.85 కోట్లు... మంత్రి సవిత



అమరావతి, (కదిలించే వార్త) డిసెంబర్ 23 : రాష్ట్రంలో వెనుకబడిన తరగతులపై సీఎం చంద్రబాబు వరాల జల్లు కురిపించారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖమంత్రి ఎస్.సవిత తెలిపారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సమీక్షాసమావేశం నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి సవిత, ఆ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. గత నెలలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బీసీలకు కేటాయించిన నిధులు, ఈ 6 నెలల కాలంలో చేపట్టిన కార్యక్రమాలు, అభివృద్ధిపై సీఎం చంద్రబాబునాయుడు అంశాల వారీగా సమీక్షించారన్నారు. బీసీ హాస్టళ్ల విద్యార్థుల డైట్ బిల్లుల కోసం బడ్జెట్ లో కంటే అదనంగా రూ.45.52 కోట్లు ఇవ్వడానికి సీఎం చంద్రబాబు అంగీకరించారన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ లో డైట్ ఛార్జీలకు రూ.135 కోట్లు చెల్లించారని, ఇప్పుడు అదనంగా రూ.45.52 కోట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. కాస్మోటిక్ ఛార్జీలకు బడ్జెట్ లో రూ.11 కోట్లు కేటాయించగా, అదనంగా రూ.21.60 కోట్లు మంజూరుకు సీఎం చంద్రబాబు అంగీకరించారని మంత్రి సవిత తెలిపారు. ట్యూటర్ల పారితోషకానికి బడ్జెట్ లో కోటి రూపాయలు కేటాయించగా, ఇప్పుడు రూ.3.20 కోట్లు అదనంగా చెల్లించడానికి ఆదేశించారన్నారు. గతంలో నిర్మాణం ప్రారంభించి 80 శాతం పనులతో అసంపూర్తిగా నిలిచిపోయిన 5 బీసీ రెసిడెన్షియల్ పాఠశాల భవనాల నిర్మాణానికి తక్షణమే రూ.85 కోట్లు విడుదల చేయాలని ఆర్థికశాఖను సీఎం చంద్రబాబునాయుడు ఆదేశించారన్నారు. ఇలా గత బడ్జెట్ కంటే అదనంగా 155.32 కోట్లు చెల్లిస్తూ సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని మంత్రి తెలిపారు.

### బీసీ స్టడీ సర్కిల్ కు అమరావతిలో 5 ఎకరాలు

బీసీ అభ్యర్థుల కోసం ఇటీవల విజయవాడలో ఉచిత సివిల్ సర్వీసెస్ కోచింగ్ సెంటర్ ప్రారంభమైన నేపథ్యంలో...రాజధాని ప్రాంతం అమరావతిలో బీసీ స్టడీ సర్కిల్ కు శాశ్వత భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందిని మంత్రి తెలిపారు. ఈ భవనం కోసం అమరావతిలో 5 ఎకరాలు కేటాయింపునకు ప్రతిపాదనలు పరిశీలిస్తామని సీఎం చంద్రబాబునాయుడు తెలిపారన్నారు. విజయవాడలో ప్రారంభించిన సివిల్స్ కోచింగ్ సెంటర్ ను పకడ్బందీగా నడపాలని, ఉత్తమ ఫలితాలు రాబట్టాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారన్నారు.

### ప్రీ, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్పులకు రూ.254.48 చెల్లింపు

కేంద్ర, రాష్ట్ర పభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ప్రీ, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్పుల కోసం రూ.254.48 కోట్లు చెల్లించాలని సీఎం చంద్రబాబునాయుడు ఆదేశించారని మంత్రి తెలిపారు. ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్పులకు రూ.31.51 కోట్లు, పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్పులకు రూ.222.97 కోట్లను కేంద్ర, రాష్ట ప్రభుత్వ వాటాలుగా సింగిల్ నోడల్ అకౌంట్ కు బదిలీ చేయాలని సీఎం ఆదేశించారన్నారు.

### ఎస్సార్ శంకరన్ రిసోర్సు సెంటర్ల ఏర్పాటు

రాష్ట్రంలో తొలి విడతగా 104 బీసీ హాస్టళ్లలో ఎస్సార్ శంకరన్ రిసోర్సు సెంటర్ల ఏర్పాటుకు సీఎం చంద్రబాబునాయుడు పచ్చజెండా ఊపారని మంత్రి తెలిపారు. ఈ సెంటర్ల ద్వారా విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ ద్వారా ఆంగ్ల భాషా నైపుణ్యం పెంచడంతో పాటు విషయ పరిజ్ఞానం పెంపుదలకు ఈ రిసోర్సు సెంటర్లు ఎంతో ఉపయోగ పడనున్నాయన్నారు. ఈ నెలాఖరులోగా ఎస్సార్ శంకరన్ రిసోర్సు సెంటర్లు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు.

### 5 బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లకు రూ.85 కోట్లు

రాష్ట్రంలో అసంపూర్తిగా 80 శాతం పనులతో నిలిచిపోయిన అయిదు బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లకు తక్షణమే రూ.85 కోట్లు విడుదల చేయాలని ఆర్థిక శాఖను సీఎం చంద్రబాబు ఆదేశించారనిమంత్రితెలిపారు.. తక్షణమే నిర్మాణాలు పూర్తి చేసి, వాటిని వినియోగంలోకి తీసుకోవాలని స్పష్టంచేశారన్నారు.

### మరిన్ని అంశాలు :

2014-19 మధ్య ఎన్టీఆర్ విదేశీ విద్యా పథకం కింద ఎంపికైన విద్యార్థులకు రూ.45.54 కోట్ల బకాయిలు చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న మూడు బీసీ భవనాలను పూర్తిచేయడానికి రూ.10.12 కోట్లు విడుదల చేశామని, తక్షణమే ఆ భవనాలను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకోవాని ఆదేశించారు. ఇప్పటికే రూ.18 కోట్లు కేటాయించిన వసతి గృహాల్లో వంట సామాగ్రి, ఇతర వస్తువుల కొనుగోలు చేయాలి. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా వివిధ కులాల కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి గల అవకాశాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశం. విడుదల చేసిన రూ.13.10 కోట్లతో వెంటనే వసతి గృహాల మరమ్మతులు చేపట్టాలి. బీసీ రక్షణ చట్టం, స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ అమలు సాధ్యసాధ్యాల కోసం గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ఏర్పాటుకు ఆదేశించిన సీఎం చంద్రబాబు . బీసీ యువతను, మహిళలను ఎంఎస్ఎంఈ ద్వారా పారిశ్రామిక వేత్తలుగా రూపొందించడానికి వారి నైపుణ్యాలను అభివృద్ధి చేసి ఆర్థిక చేయూత ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కాపు భవనాలను పూర్తి చేయడానికి రూ.5.41 కోట్లు విడుదలకు అంగీకరించిన సీఎం చంద్రబాబు ఈడబ్ల్యూఎస్ లో ఉన్న బీపీఎల్ కుటుంబాలను అభివృద్ధి చేయడానికి యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్న సీఎం చంద్రబాబు ఏపీ బ్రాహ్మణ క్రెడిట్ కోపరేటివ్ సొసైటీ మాదిరిగా ఇతర ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్లకు కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలు ఏర్పాటు చేసి వ్యక్తిగత, గ్రూపు రుణాలు అందించాలి. గుంటూరులోని బ్రాహ్మణ కార్పొరేషన్ కు చెందిన స్థలంలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించి వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని బ్రాహ్మణుల అభివృద్ధికి, సంక్షేమానికి వినియోగించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రిసవిత తెలిపారు.

# "స్వచ్ఛ ధర్మవరమే"లక్ష్యం.

-మంత్రి సత్య కుమార్ యాదవ్

-ధర్మవరంను సుందరికరంగా తీర్చిదిడటమే కూటమి లక్ష్యం.







ధర్మవరం (కదిలించే వార్త) డిసెంబర్ 23 : ధర్మవరం ప్రాంతాన్ని అతి సుందరంగా తీర్చి దిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య శాఖల మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. సోమవారం ధర్మవరం మండలంలోని తుమ్మల గ్రామంలో సుమారు రూ,2 కోట్ల 23 లక్షలతో, నూతనంగా డంప్ యార్డ్ నిర్మాణానికి సంబంధించి మంత్రి భూమి పూజ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ధర్మవరం పురపాలక సంఘం సంబంధించిన వర్మి కంపోస్టు గత 8 సంవత్సరాల నుండి నిరుపయోగంగా ఉందని ప్రస్తుతం మరమ్మత్తుల పనులు పూర్తిచేసి నేడు పునః ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. తద్వారా పురపాలక సంఘానికి ఒక సంవత్సర కాలంలో 90 రోజులకు 40 టన్నుల దాకా సేంద్రియ ఎరువు తయారుతోపాటు ఒక సంవత్సర కాలానికి రూ.14 లక్షలు ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు. ధర్మవరం పట్టణంలో ఒక రోజుకు 73 టన్నులు చెత్త ఉత్పత్తి జరుగుతున్నదని మంత్రి పేర్కొన్నారు. అలాగే వ్యర్థపదార్థాల సేకరణ కేంద్రం (ఎంఆర్ఎఫ్) ద్వారా తడి , పొడి చెత్తలను వేరు చేయడం జరుగుతుందన్నారు. ధర్మవరం ఎంతో ప్రసిద్ధి చెందిన ప్రాంతమని స్వచ్ఛ ధర్మవరంగా తీర్చిదిద్దే క్రమంలో ప్రజలు విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ఉదార భావం కలిగిన వారందరూ భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోది నేతృత్వంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం సత్ఫలితాలు ఇచ్చిందని మంత్రి తెలిపారు. సమిష్టి కృషితో ధర్మవరం పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. చెత్త నుండి సంపద సృష్టించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని, ప్రజలు అనారోగ్య బారిన పడకుండా ఉండేందుకు పురపాలక సంఘం చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ముఖ్యంగా పరిశుద్ధ నీటి కారణంగా, దోమల వల్ల డేంగి డయోరియా, మలేరియా తదితర విష జ్వరాల బారిన పడకుండా ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కనీసం నీటి ట్యాంకులను శుభ్రం కూడా చేయలేకపోయిందని 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త గత ప్రభుత్వం వారసత్వంగా ఇచ్చిందని మంత్రి విమర్శించారు. రైతులకు నాణ్యమైన సేంద్రియ ఎరువులు అందించే క్రమంలో ఆ చెత్త నుంచే సంపద సృష్టించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కేంద్ర ,రాష్ట్ర పథకాల ప్రజలు అవగాహన కలిగి అర్హులందరూ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు. జన వికాస్ యోజన, అమృత్ తదితర పథకాల అమలు అలాగే కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు. పురపాలక సంఘంలో పనిచేస్తున్న ఉద్యోగ ,సిబ్బంది సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. ముఖ్యంగా పురపాలక సంఘం అధికారులు కాలువల్లో మురికి నీరు , రోడ్లపై చెత్త లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకుముందు ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, రాష్ట్ర జనసేన నాయకులు చిలకం మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ర్ ప్రమోద్ కుమార్ , తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# పాన్‌కేక్ కిడ్నీల మధ్య క్యాన్సర్ కణితిని కీహోల్ సర్జరీతో తీసిన ఏఐఎన్‌యూ వైద్యులు.

-3.75 లక్షల మందిలో ఒకరికే వచ్చే అరుదైన సమస్య

-3-డి మోడలింగ్ ద్వారా క్యాన్సర్ కణితి గుర్తింపు

-కీహోల్ పద్ధతిలో తొలిసారిగా ఇలాంటి సంక్లిష్ట కణితి తొలగింపు



హైదరాబాద్, (కదిలించే వార్త) డిసెంబర్ 23 : హైదరాబాద్ నగరంలోని కొంపల్లి ప్రాంతానికి చెందిన 45 ఏళ్ల మహిళకు పుట్టుకతోనే రెండు కిడ్నీలు కలిసిపోయి ఉండడంతో పాటు.. వాటిలో కుడివైపు కిడ్నీ ఉండాల్సిన ప్రదేశంలో కాకుండా కింది భాగంలో ఏర్పడింది. పైగా మామూలుగా కిడ్నీ అంటే చిక్కుడు గింజ ఆకారంలో ఉంటుంది. కానీ ఈ కేసులో మాత్రం అవి పాన్‌కేక్ మాదిరిగా ఉన్నాయి. 45 ఏళ్లుగా ఆ మహిళ ఇలా పాన్‌కేక్ కిడ్నీలతోనే జీవిస్తున్నారు. తాజాగా ఆ రెండింటికీ మధ్యలో క్యాన్సర్ కణితి వచ్చింది. పాన్‌కేక్ కిడ్నీలు ఉండడమే అత్యంత అరుదు. 3.75 లక్షల మందిలో ఒక్కరికి మాత్రమే ఇలా జరుగుతుంది. ఇలాంటి ప్రదేశంలో కేన్సర్ కణితి రావడం మరింత అరుదు. కలిసిపోయిన కిడ్నీలను ఫ్యూజ్డ్ కిడ్నీ అని, వేరే ప్రదేశంలో ఉండడాన్ని ఎక్టోపిక్ కిడ్నీ అని అంటారు. ఇలాంటి సందర్భాల్లో ఆ రెండింటికీ మధ్యలో కణితి ఏర్పడితే దాన్ని కనిపెట్టడమే చాలా కష్టం. కిడ్నీలకు రక్తసరఫరా చేసే రక్తనాళాలు కూడా ఎక్కడున్నాయో గుర్తించాలి. అందుకే.. నగరంలోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) వైద్యులు సీటీ స్కాన్ చేసి, దాన్ని ఒక సాఫ్ట్‌వేర్‌కు అనుసంధానించడం ద్వారా 3-డి ఇమేజ్ సృష్టించారు. దాని సాయంతో అసలు కిడ్నీలు ఎక్కడెక్కడ ఉన్నాయి, వాటికి రక్తసరఫరా ఎటు నుంచి జరుగుతోంది, కణితి ఎక్కడుందన్న విషయాలను గుర్తించారు. ఈ వివరాలను ఆస్పత్రికి చెందిన రోబోటిక్ అండ్ యూరో ఆంకాలజీ విభాగం డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎం గౌస్ తెలిపారు. "కొంపల్లికి చెందిన 45 ఏళ్ల మహిళ వచ్చినప్పుడు పరీక్షలు చేస్తే.. ఆమెకు క్యాన్సర్ ఉన్నట్లు తెలిసింది. సీటీ స్కాన్ చేసి చూడగా పరిస్థితి మరింత సంక్లిష్టంగా అనిపించింది. దాంతో అప్పుడు 3-డి మోడల్ సృష్టించి దాన్ని పరిశీలించగా.. రెండు కిడ్నీలు కలిసిపోయి ఉండడం, కుడివైపు కిడ్నీ ఉండాల్సిన చోట కాకుండా కింద కటిప్రాంతంలో ఉండడం, ఒక కిడ్నీ ఉండాల్సిన ఆకారంలో కాకుండా పాన్‌కేక్‌లా ఉండడం లాంటి సమస్యలు చాలా ఉన్నాయి. ఇప్పుడు ఆ రెండింటి మధ్యలో కణితి ఏర్పడడం లాంటివి గుర్తించాము. సాధారణంగా అయితే ఇలాంటి కణితులను అవి సరిగ్గా ఎక్కడ, ఎంత పరిమాణంలో ఉన్నాయో గమనించడం చాలా కష్టం. అందుకే అత్యంత అరుదుగా చేసే 3-డి మోడలింగ్ పద్ధతిని మేం ఎంచుకున్నాం. దీనివల్ల శస్త్రచికిత్సకు ముందుగానే చేసుకునే ప్లానింగ్ చాలా సులభం అవుతుంది. ఇలాంటి కేసుల్లో కిడ్నీలో కొంత భాగం గానీ, పూర్తి కిడ్నీని గానీ తొలగించాల్సి ఉంటుంది. అయితే ఈ కేసులో సంక్లిష్టత చూసుకుంటే.. ఇది పాన్‌కేక్ కిడ్నీ కావడం, రక్తసరఫరా కూడా ఇబ్బందికరంగా ఉండడంతో ఓపెన్ శస్త్రచికిత్స చేయడం కుదరని పని. దాంతో అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి కీహోల్ శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించాం. ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సి.మల్లికార్జున నాయకత్వంలో మా బృందం అత్యంత అరుదైన, సంక్లిష్టమైన ఈ శస్త్రచికిత్స ప్రారంభించింది. మా ఆస్పత్రిలోని ప్రముఖ యూరో ఆంకాలజిస్టు డాక్టర్ రాజేష్ కూడా ఈ శస్త్రచికిత్స మొత్తంలో చాలా కీలకపాత్ర పోషించారు. 3-డి మోడల్ ఉండడంతో, కేవలం రెండు చిన్న రంధ్రాలు చేసి వాటి ద్వారా మొత్తం కణితిని అత్యంత కచ్చితత్వంతో తొలగించాం. కీహోల్ శస్త్రచికిత్స కావడంతో రక్తస్రావం కూడా చాలా తక్కువగానే జరిగింది. రోగి పూర్తిగా కోలుకోవడంతో మూడో రోజునే ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేశాం.




### ఇలా చేయడం ఇదే తొలిసారి

ఈ కేసు చాలా చరిత్రాత్మకం. ఎందుకంటే.. ఇలాంటి కలిసిపోయి ఉన్న, పాన్‌కేక్ కిడ్నీల మధ్యలో ఏర్పడిన కణితిని ఇప్పటివరకు కేవలం ఓపెన్ పద్ధతిలోనే తొలగించారు. కీహోల్ శస్త్రచికిత్స చేయడం ఇప్పటివరకు ఎక్కడా లేదు. తొలిసారిగా ఏఐఎన్‌యూలోనే ఈ ఘనత సాధించగలిగాం. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానానికి వైద్యుల నైపుణ్యం కూడా తోడైనప్పుడే ఇలా చేయగలం. 3-డి మోడలింగ్ చేయగలడం ఇందులో అతిపెద్ద విజయం. దానివల్లే అన్నిరకాల సవాళ్లను మేం అధిగమించి, శస్త్రచికిత్సను విజయవంతంగా చేయగలిగాం" అని డాక్టర్ ఎస్ఎం గౌస్ వివరించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సి.మల్లికార్జున మాట్లాడుతూ, "యూరాలజీ, ఆంకాలజీ విభాగాల్లో అత్యుత్తమంగా ఏం చేయగలమో అన్నింటినీ చేయాలన్నది ఏఐఎన్‌యూలో మా అందరి ఏకైక లక్ష్యం. అందుకోసం అన్నిరకాల సరిహద్దులను చెరిపేందుకు మేం సదా సిద్ధం. ఈ విజయం మా బృందం నిబద్ధత, సమర్థత, అత్యంత సంక్లిష్ట కేసులను కూడా పూర్తి కచ్చితత్వంతో చేయగల సామర్థ్యాలకు మరో నిదర్శనం" అని చెప్పారు.

# జిల్లా పోలీస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్ కు108 పిటీషన్లు

## పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను లోతుగా వినిన జిల్లా ఎస్పీ వాటి పరిష్కారానికి ఆదేశాలు జారీ



అనంతపురం (కదిలించే వార్త) డిసెంబర్ 23 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ పి.జగదీష్ నేతృత్వంలో చేపట్టారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజల నుండీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 108 పిటీషన్లు వచ్చాయి. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రూరల్ డీఎస్పీ టి.వెంకటేష్, పాల్గొన్నారు.

# టిడిపి పార్టీ అత్యధిక సభ్యత్వ నమోదు చేసిన నాగరాజు పై హర్షం వ్యక్తం చేసిన...ఎమ్మెల్యే దగ్గుపాటి.



అనంతపురం (కదిలించే వార్త) డిసెంబర్ 23 : అనంతపురం నగరం మూడవ డివిజన్ టిడిపి ఇన్చార్జ్ బోయ నాగరాజును టిడిపి పార్టీ సభ్యత్వం అత్యధికంగా నమోదు చేసినందుకు హర్షం వ్యక్తం చేసి, అభినందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో శాలువా కప్పి అభినందించిన ఎమ్మెల్యే. నియోజకవర్గంలో నాయకులు కూడా సభ్యత్వ నమోదులో వేగం పెంచాలని సూచించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.

## గుంతకల్ నుండి బళ్లారి కి తరలిస్తున్న గంజాయి,నలుగురు వెక్తులు అరెస్ట్.

### -3కెజిల గంజాయి, కారు స్వాదినం.

### -ఒన్ టౌన్ పోలీసులు.



గుంతకల్ (కదిలించే వార్త) డిసెంబర్ 23: జిల్లా ఎస్పీ పి జగదీశ్, ఉత్తర్వుల మేరకు... గుంతకల్ సడీపీవో , ఏ . శ్రీనివాస్ అద్వర్యం లో గుంతకల్ టౌన్ సి.ఐ బి . మనోహర్ పక్కా సమాచారం తో తన సిబ్బంది మరియు ఆర్ పి ఎఫ్ ఎస్ ఐ - ఏ జయప్రకాశ్ రెడ్డి, వారి సిబ్బందితో పాటు ఓడిస్సా రాష్ట్రము, భువనేశ్వర్ నుండి రైలు లో గుంతకల్ కు గంజాయి ని తీసుకొని వచ్చి, గుంతకల్ రైల్వే స్టేషన్ నుండి బళ్లారి కారు నెంబర్,కె ఏ,369280 నంబర్ గల కారులో గంజాయి ని తరలిస్తుండగ నలుగుర్ని అరెస్టు చేశారు. వీరి నుండి 3 కేజీ ల గంజాయి మరియు నేరానికి ఉపయోగించిన కె ఏ,369280 నంబర్ గల క్విడ్ కంపెనీ కి చెందిన కారును సీజ్ చేశారు. నిందితుల వివరాలు,1. గంగా. రాము,పుని రాము, ముల్లార్ పేట, రూపనగుడి రోడ్, బళ్ళారి, కర్నాటక రాష్ట్రం



2. రాచకొండ వెంకట సాయి, మార్కండేయ కాలనీ, శ్రీరాంపురం, బళ్ళారి, కర్నాటక రాష్ట్రం

3. చెత్రగుడి. రామకృష్ణ, వరబసప్ప గుడి దగ్గర, రూపనగుడి రోడ్, బళ్ళారి, కర్నాటక రాష్ట్రం

4. షికారి దుర్గేశ్ షికారి కాలనీ, భాగ్య నగర్, గుంతకల్లు.

**-గంజాయి జోలికెళితే చర్యలు తప్పవు :**

గంజాయి జోలికెళితే చర్యలు తప్పవని గుంతకల్లు ఒన్ టౌన్ సి.ఐ మనోహర్ హెచ్చరించారు. గంజాయి విక్రయించినా... రవాణాకు పాల్పడినా చర్యలు తీసుకుంటామన్నారు. మట్కా, పేకాట, గంజాయిల గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే తమకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చనవారి వివరాలు గోప్యం గా ఉంచుతామని పేర్కొన్నారు.

## తాతిరెడ్డిపల్లె లో మూడు రోజులపాటు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం



లింగాల (కదిలించే వార్త) డిసెంబర్ 23: లింగాల మండలంలోని తాతిరెడ్డి పల్లె గ్రామంలో పులివెందుల పురోహితులు బ్రహ్మశ్రీ పంచాంగం రామ్ కుమార్ శర్మ వారి ఆధ్వర్యంలో 11 మంది వేద పండితులచే శ్రీ శ్రీ శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమాలు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తున్నారు. తొలి రోజు సోమవారం ఉదయం ఎంపీ అవినాష్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొనగా గ్రామస్తులు మండల నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అలాగే పేద పండితులు పూర్ణకుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. యాగశాలలో ప్రవేశించే పుణ్య దంపతులను ఆయన ఆశీర్వదించారు. అదేవిధంగా బుధవారం వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీతారాముల విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో పాల్గొంటారని అందుకు సంబంధించి రూట్ మ్యాప్ ను ఏర్పాటు చేసేందుకు పరిశీలించారు.ఈ విషయమై ఎస్ఐ మధుసూదన్ రావు తో ఆయన చర్చించారు. గ్రామ ప్రజలు భక్తులు ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. అలాగే మూడు రోజులపాటు ఉదయం నుండి రాత్రి వరకు అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. మంగళవారం రాత్రి డ్రామా మరియు తాళాల భజన కార్యక్రమాలు నిర్వహించారు.అలాగే బుధవారం శ్రీ శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి మధ్యాహ్నం 2:30 గంటలకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వస్తున్నారని గ్రామ ప్రజలు అన్నారు. అలాగే ఉదయం 9 గంటల నుండి బండలాగు ఎద్దుల పందాలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మొదటి బహుమతి 70 వేల రూపాయలు, రెండవ బహుమతి 50 వేల రూపాయలు, మూడవ బహుమతి30 వేల రూపాయలు, నాలుగవ బహుమతి 20వేల రూపాయలు, ఐదవ బహుమతి పదివేల రూపాయలు నిర్వహించామని గ్రామస్తులు తెలిపారు. అలాగే సాయంత్రం తాతి రెడ్డిపల్లి గ్రామంలో 4-00 గంటల నుండి గ్రామోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.అలాగే మహిళలచే కోలాట కార్యక్రమం నిర్వహించామన్నారు. అలాగే రాత్రి 9 గంటల నుంచి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన డ్రామా నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెర్లోపల్లిలో ఏడు రోజులపాటు కొనసాగిన భాగవత సప్తాహం



లింగాల s(కదిలించే వార్త) డిసెంబర్ 23:లింగాల మండలంలో ని పార్ణపల్లి కోణ మల్లేశ్వర స్వామీ ఆలయం సమీపం లోని కుందిలి చెర్లోపల్లి గ్రామంలో శ్రీ రామాలయం లో సోమ వారం భాగవత సప్తాహం ముగిసింది. ఏడు రోజుల పాటు వెలిదండ్ల శ్రీ హరి హర భాగవత భక్త సమాజ నిర్వహ్మలో ఏడు రోజులు పాటు విజయవంతంగా కొనసాగిందని వారు అన్నారు. గ్రామం పుర వీదుల్లో ను ఆలయం చుట్టూ ఓం నమో భగవతే వాసు దేవాయ మంత్రాన్ని అల్పిస్తూ జై శ్రీ కృష్ణ జై శ్రీ కృష్ణా అంటూ ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చే సి న గ్రామస్థులకు భాగ వత పండితులకు, గ్రామస్తులకు అధ్యక్షులు ములి నారాయణ రెడ్డి కీ ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి గ్రామస్తులు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు.



## అనంతలో సభ్యత్వాల నమోదు కోసం భారీగా విరాళాలు

### ఒక్కరోజే 2.25లక్షల రూపాయల విరాళం

### ఎమ్మెల్యే దగ్గుపాటికి అందజేసిన టీడీపీ నాయకులు

### విరాళాలు అందించిన నాయకులకు ఎమ్మెల్యే దగ్గుపాటి అభినందనలు



అనంతపురం (కదిలించే వార్త) డిసెంబర్ 23:అనంతపురం నగరంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు కోసం భారీగా విరాళాలు అందాయి. మూడవ డివిజన్ కు చెందిన టిడిపి నాయకుడు బోయ నాగరాజు 75 వేలు, 44వ డివిజన్ కు చెందిన టిడిపి నాయకుడు రాజేష్, 6వ డివిజన్ చెందిన వెంకటస్వామి 50వేలు, 50వ డివిజన్ కు చెందిన టిడిపి నాయకుడు నరేంద్ర చౌదరి 50 వేలు అందజేశారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటికి ఈ విరాళాలు అందించారు. విరాళాలు అందించిన టీడీపీ నాయకుల్ని ఎమ్మెల్యే దగ్గుపాటి అభినందించారు. అనంతరం నాయకులతో విడివిడిగా సమావేశమై.. సభ్యత్వ నమోదు పురోగతి గురించి ఆరా తీశారు. ఇప్పటికీ కొన్ని డివిజన్లలో సభ్యత్వ నమోదు వెనుకబడి ఉన్నారని.. ఇందుకు కారణాలేంటో చెప్పాలన్నారు. సభ్యత్వ నమోదు చేయించుకునేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారని.. కానీ ఇంకా చాలా మంది ఆ దిశగా వారిని ప్రోత్సహించలేదన్నారు. కొన్ని చోట్ల పేదలకు సభ్యత్వాల నమోదు చేయించేందుకు మనమే చొరవ తీసుకోవాలన్నారు. పెద్ద ఎత్తున విరాళాలు కూడా ఇస్తున్నారని.. సభ్యత్వాల నమోదులో మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, టిడిపి దాడి శ్రీనివాసులు, నాగు, కడ్డీ శీనా, కార్పెంటర్ నారాయణ, ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు, ఆటలు ద్వారా ఫిజికల్ ఫిట్ నెస్ తో పాటు మానసికోల్లాసం కల్గుతుంది

### జిల్లా ఎస్పీ పి.జగదీష్

### జిల్లా పోలీస్ స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ - 2024 ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ






అనంతపురం, (కదిలించే వార్త) డిసెంబర్ 23: నిత్యం విధుల్లో బ్యుజీగా ఉండే పోలీసు సిబ్బందికి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఫిజికల్ ఫిట్ నెస్ తో పాటు ఎంతో మానసికోల్లాసాన్ని కల్గిస్తాయని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభిప్రాయపడ్డారు. కొంత వరకు పని ఒత్తిడి నుంచి కూడా ఉపశమనం పొందవచ్చని నిత్యం మనం చేసే విధులకు ఈ క్రీడా స్ఫూర్తి ఎంతో దోహదం చేస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో



మూడు పాటు జరిగే జిల్లా పోలీస్ స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ -2024 స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ స్పోర్ట్ మీట్లో జిల్లాలోని ఏ.ఆర్., స్పెషల్ పార్టీ విభాగాలతో పాటు ఏడు సబ్ డివిజన్లకు సంబంధించిన పోలీసు క్రీడా బృందాలు పాల్గొన్నాయి. ముందుగా. స్పోర్ట్స్ మీట్ అండ్ గేమ్స్ మీట్ ప్రారంభమయినట్లు సంకేతంగా కాగడా( జ్యోతి) వెలిగించారు. పతాకాలను ఆవిష్కరించారు. శుభ సూచికగా తెల్ల కపోతాలను, బెలూన్లను ఎగురవేశారు. జిల్లా ఎస్పీ ఈ బృందాలను పరిచయం చేసుకుని వారి నుంచీ గౌరవవందనం స్వీకరించారు. ఆ తర్వాత అనంతరం ఎస్పీ మాట్లాడారు. ఆయన మాటల్లోనే. రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు ప్రతీ సంవత్సరం స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ నిర్వహిస్తున్నాం. హోదాలు మరచి అందరూ ఒక టీంగా ఏర్పడి కష్టించాల్సి ఉంటుంది. చిన్న పెద్ద అనే బేధాలు లేకుండా సిబ్బంది మధ్య ఒక స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుంది. అంతేకాకుండా ఒక పని కోసం అందరూ కలసి శ్రమించే సమిష్టితత్వం అలవడుతుంది. సిబ్బంది




మధ్య సమన్వయం పెరుగుతుంది. సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తే ఎలాంటి సవాళ్లనైనా సులువుగా ఎదుర్కోవచ్చు. పోలీసుశాఖలో ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ, దేహదారుఢ్యం కల్గి ఉండటం చాలా ముఖ్యం. ఈ స్పోర్ట్ అండ్ గేమ్స్ వల్ల ఇవి మెరుగుపడుతాయి. స్పోర్ట్ అండ్ గేమ్స్ లో పాల్గొనే ప్రతీ ఒక్కరూ నిబద్ధత కల్గి ఉండాలి. ఇదే మాదిరిగానే నిత్యం మనం చేసే విధుల్లో నిబద్ధత కనబరిస్తే ప్రజలకు మెరుగైనసేవలు అందించవచ్చు. తద్వారా పోలీసుశాఖకు కూడా మంచి పేరు వస్తుంది. పోలీసుశాఖలో చేరిన తొలినాళ్లలో నేర్చుకున్న శిక్షణను ఇవి మరువనీయవు. జిల్లాలో నిర్వహించే క్రీడల్లో మంచి ప్రతిభను కనబరిచి రేంజ్ , రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో జరిగే పోలీసు క్రీడల్లో బాగా రాణించి జిల్లా పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం .800 మీటర్ల పరుగు, వాలీబాల్ క్రీడలను ఎస్పీ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, డీఎస్పీలు వెంకటేష్, రవిబాబు,



రామకృష్ణుడు, ఎస్బీ సి.ఐ లు ధరణీకిశోర్, క్రాంతికుమార్ , ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, రాముడు, సి.ఐ లు రాజేంద్రనాథ్ యాదవ్, శ్రీకాంత్, శాంతిలాల్, కనుమూరి సాయినాథ్, రఘు ప్రసాద్, శ్రీ హర్ష, రామసుబ్బయ్య, మస్తాన్, నీలకంఠ, యువరాజు, ఇస్మాయిల్, హరినాథ్, వెంకటేష్ నాయక్, పోలీసు డాక్టర్ వెంకటేష్ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, లక్ష్మినారాయణ, సరోజ, ఆనంద్, నాగరాజు, ఆర్ ఎస్ ఐ లు జాఫర్, మగ్బూల్, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటికి ఏపీ పంచాయతీ రాజ్, ఛాంబర్ ఘనంగా సన్మానం.

### -నేను ఎమ్మెల్యే స్థాయికి వచ్చానంటే పంచాయతీరాజ్ ఛాంబర్ వల్లనే.

### -ఇందుకు ఎమ్మెల్యే పరిటాల సునీత, రాజేంద్రప్రసాద్ కు కృతజ్ఞతలు.

### -ఆ రోజు సర్పంచుల హక్కుల కోసం పోరాడాను..ఎమ్మెల్యే దగ్గుపాటి.

### -భవిష్యత్ లో సర్పంచుల హక్కుల కోసం అసెంబ్లీలో ప్రస్తావిస్తానన్న ఎమ్మెల్యే

### -ఎమ్మెల్యే దగ్గుపాటి గొప్ప మనసున్న వ్యక్తి.. బాబు రాజేంద్రప్రసాద్.

అనంతపురం(కదిలించే వార్త) డిసెంబర్ 23:అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఘనంగా సన్మానించింది. అనంతపురం జడ్పీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ పంచాయతీరాజ్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ ఎలమంచిలి బాబు రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కమిటీతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచ్ ల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నేను ఎమ్మెల్యే స్థాయికి వచ్చానంటే... కచ్చితంగా పంచాయతీరాజ్ ఛాంబర్ వలనేనని అన్నారు. ఆ రోజు ఎంపీపీగా ఎమ్మెల్యే పరిటాల సునీత అవకాశం కల్పించారని.. ఆ తర్వాత పంచాయతీరాజ్ ఛాంబర్ లోకి రాజేంద్రప్రసాద్ తీసుకోవడం వలన తనుకు అవకాశాలు వచ్చాయన్నారు. గతంలో సర్పంచుల హక్కుల కోసం, గ్రామాల అభివృద్ధి కోసం అనేక పోరాటాలు చేశామని అన్నారు. అప్పట్లోనే నారా లోకేష్ దృష్టిలో ఉన్నానని.. ఆరోజే నాకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించేందుకు బీజం పడిందన్నారు. పంచాయతీరాజ్ ఛాంబర్ లో సర్పంచుల సంఘాన్ని నేను ఎప్పటికీ మరువలేనన్నారు. భవిష్యత్తులో సర్పంచుల హక్కుల కోసం అసెంబ్లీలో ప్రస్తావిస్తానన్నారు. ముఖ్యమంత్రి



చంద్రబాబు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ దృష్టికి ఎప్పటికప్పుడు మీ సమస్యలు తీసుకెళ్లి పరిష్కారం




చేసేందుకు నా వంతుగా పనిచేస్తానని అన్నారు. తనను ఎమ్మెల్యేగా చూడవద్దని మీలో ఒక సభ్యుడు గానే భావించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. మరోవైపు పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షుడు బాబు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి ఒక మంచి మనసున్న వ్యక్తి అని అభిప్రాయపడ్డారు. ఆయన ఎమ్మెల్యే అయ్యారంటే పంచాయతీరాజ్ ఛాంబర్ గర్విస్తోందని... మాలో ఒకరు ఈ స్థాయికి వెళ్ళినందుకు తమకు సంతోషంగా ఉందన్నారు. దగ్గుపాటికి సన్మానం చేయడం అంటే మాలో మాకు సన్మానం చేసినట్టుగానే ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, పంచాయతీరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, సర్పంచుల







సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మి, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోద్ రాజు, పంచాయతీరాజ్ రాష్ట్ర ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దేగల కృష్ణమూర్తి, ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునిరెడ్డి, పంచాయతీరాజ్ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు ధనుంజయ యాదవ్, పంచాయతీరాజ్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీపీ ఇస్మాయిల్, చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముత్యాలరావు, ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు భూషణ్, వెంగమ నాయుడు, పంచాయతీ రాజ్ రాష్ట్ర కమిటీ నాయకులు ప్రతాప్ నాయుడు, వేలూరు రంగయ్య, వీరేష్, సుబ్బరామయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు రాయల్ మధు, రాయలసీమ బలిజ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, ఉమ్మడి అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీరాజ్ ఛాంబర్ కమిటీ మెంబర్లు, సర్పంచ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

### - సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి), అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, తదితరులు..





అనంతపురం, (కదిలించే వార్త) డిసెంబర్ 23 : అనంతపురం నగరంలోని అరవింద నగర్ లో ఉన్న సి.యస్.ఐ. హోళి ట్రినిటి చర్చ్ లో సోమవారం రాత్రి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి), అనంతపురం




పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, డిఆర్ఓ ఏ.మలోల, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి) మాట్లాడుతూ సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం జరుగుతోందన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇరుగుపొరుగు వారిని ప్రేమతో చూడాలని, వారు తిరిగి ప్రేమను పంచుతారని, క్రిస్మస్ ను ఆనందంగా జరుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యక్రమంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం జరుగుతోందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఉండాలని ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. క్రిస్మస్ ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగ అని, బైబిల్ లో సాటి మానవులను ప్రేమించాలని చెప్పడం జరుగుతోందన్నారు. బైబిల్ ని చదువుకొని సమాజంలో మార్పును తీసుకురావాలన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. - జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ అందరికీ సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. శాంతికి, ప్రేమకు చిహ్నంగా ఏసుక్రీస్తు జన్మదినాన్ని క్రిస్మస్ గా జరుపుకుంటున్నామన్నారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. - ఈ సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు, క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఫాస్టర్లకి 5 వేలు రూపాయాల గౌరవ వేతనం ఇచ్చేవారని, దానిని 8 వేల రూపాయలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పెంచడం జరిగిందని, ఇందుకు సీఎంకి కృతజ్ఞతలు తెలిపారు. ఆనందంగా క్రిస్మస్ ను జరుపుకోవాలని, కలిసిమెలిసి జీవించాలన్నారు. - అనంతరం జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి), ఎంపీ, జడ్పి చైర్ పర్సన్, ఎమ్మెల్యేలు క్రిస్మస్ వేడుకల కేక్ ను కట్ చేశారు. అంతకుముందు క్యాండిల్ వెలిగించి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి)కి, ఎంపీ, ఎమ్మెల్యేకి శాలువా కప్పి సన్మానం చేశారు. అలాగే పాస్టర్ లను, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డిని జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి), ఎంపీ, ఎమ్మెల్యే, తదితరులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శమంతకమణి, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర



అధ్యక్షులు స్వామి దాసు, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి, ఆర్డీవో కేశవ నాయుడు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, క్రిస్టియన్ మైనార్టీ డిపిఎం మధుసూదన్ రెడ్డి, సి.యస్.ఐ. హోళి ట్రినిటి చర్చ్ ఫాదర్ బెన్హర్ బాబు, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, తహసిల్దార్ హరికుమార్, పాస్టర్ లు భాస్కర్, జాన్ సుధీర్, కృపాదాసు, జాన్ సుధాకర్, విజయరాజు, క్రిస్టియన్లు, తదితరులు పాల్గొన్నారు.

### వైసీపీ నేతలు అవి కూడా ఆక్రమించారు..

# టీడీపీ ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు



కడప: ప్రజల కోసం పనిచేయాలనే ఆలోచన కడప మేయర్ సురేష్ బాబుకు ఎంతమాత్రం లేదని ఒక నియంతలా వ్యవహరించారని తెలుగుదేశం పార్టీ కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఆరోపించారు. ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఇవాళ(సోమవారం) కడపలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవిరెడ్డి మాట్లాడుతూ.. కడప కార్పొరేషన్ సమావేశం ఈరోజు చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. అజెండాలో చర్చ జరగకుండా బిల్లులు ఆమోదం చేసుకున్నారని చెప్పారు. ఇలాంటి సమావేశానికి ప్రజాధనం దుర్వినియోగం చేశారని విమర్శించారు. ఒక మహిళ ఎమ్మెల్యే అంటే ఈ మేయర్‌కు గౌరవం లేదని మండిపడ్డారు. కడప కార్పొరేషన్ రాయించుకున్నట్లు వ్యవహరించారని ధ్వజమెత్తారు. వైసీపీ అచ్చోసిన ఆంబోతులా మేయర్‌ను వదిలేసిందని మండిపడ్డారు. ఈ సమావేశంలో వైసీపీ కార్పొరేటర్లు హంగామా చేశారని అన్నారు. వైసీపీ నేతలు గుడి, మసీదు, చర్చి స్థలాలు ఆక్రమించారని ఆరోపించారు. కార్పొరేటర్లు టీడీపీలో చేరారని జీర్ణించుకోలేక మేయర్ కుర్చీ డ్రామా ఆడుతున్నారని విమర్శించారు. ఈ మేయర్‌కు ప్రజలు బుద్ధి చెప్పే సమయం వచ్చిందన్నారు. కనీసం వీధి కుక్కలను అరికట్టలేని పరిస్థితి కార్పొరేషన్‌లో ఉందని అన్నారు. తాము అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక చర్చ జరగకుండానే బిల్లులు ఆమోదం చేసుకున్నారని ఆగ్రహించారు. మేయర్ కుటుంబ సభ్యులు నిబంధనలకు వ్యతిరేకంగా ఇళ్ల నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. 54 అంశాలు చర్చ జరగకుండా ఆమోదించుకోవడం కరెక్ట్ కాదని అన్నారు. ఈ సమావేశం ఇలా ముగించడం సిగ్గుచేటని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి అన్నారు. కాగా.. కడప నగర కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం సోమవారం ఉద్రిక్తంగా సాగింది. ఈ సమావేశానికి ముందే కార్పొరేషన్ కార్యాలయం వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. మేయర్ డౌన్ డౌన్ అంటూ టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. దీంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. వైసీపీ పాలకవర్గం, కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి మధ్య కుర్చీ వివాదం నడుస్తోంది. గత సమావేశాల్లో వైసీపీ మేయర్ సురేష్ బాబు తనకు కుర్చీ వేయకుండా అవమానించారని ఎమ్మెల్యే మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు కూడా సమావేశాలకు ముందు కార్పొరేషన్ ఆఫీసు వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఆందోళనకు దిగిన వారిని పోలీసులు అడ్డుకున్నారు. అక్కడ ఎలాంటి ఉద్రిక్తతలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించారు. కడప కార్పొరేషన్ పరిధిలో 144 సెక్షన్ విధించారు. కాగా ఇటీవల వైసీపీనుంచి టీడీపీలో 8 మంది కార్పొరేటర్లు చేరారు.

### తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంపై

# ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది

**మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి**

**23వ డివిజన్లో మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమం**

**మేము ఇళ్ల పట్టాలు ఇస్తే. వైసీపీ వారు రద్దు చేశారన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**

అనంతపురం **(కదిలించే వార్త) డిసెంబర్ 23:**తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మీ ఇంటింటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఆయన 23వ డివిజన్ లో పర్యటించారు. ఉదయం 7 గంటల నుంచి ఫెర్రర్ నగర్ లో కార్పొరేటర్ హరిత, టిడిపి నాయకులు, అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ప్రధానంగా అక్కడున్న పలు హౌసింగ్ సమస్యలను ఎక్కువగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అలాగే డ్రైనేజీ, వీధిలైట్ల సమస్యను కూడా ఎమ్మెల్యే వద్ద ప్రస్తావించారు. కొన్ని సమస్యలకు అక్కడికక్కడే ఎమ్మెల్యే పరిష్కారం చూపించారు. మరి కొన్నింటికి నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి సంక్షేమ పథకాల అమలు గురించి ఆరా తీశారు. పింఛన్ల పంపిణీ పై ప్రజల నుంచి హర్షం వ్యక్తమైంది. ఒకటో తేదీ ఉదయం 6 గంటలకు వచ్చి పింఛన్లు ఇస్తున్నారని చాలామంది ఎమ్మెల్యే వద్ద సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని వీటిని ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకెళ్తున్నామని వివరించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలు కూడా రద్దు చేశారని.. వైసిపి హయాంలో ఇస్తామన్న ఇళ్లు లేవు, ఇళ్ల పట్టాలు లేవని ఎమ్మెల్యే అన్నారు. త్వరలోనే అర్హులైన అందరికీ ఇళ్ల పట్టాలిస్తామని ఇల్లు కూడా నిర్మించే బాధ్యత ఈ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ విష్ణుమూర్తి, వాల్మీకి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పి.ఎల్.ఎన్ మూర్తి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, అనంతపురం రూరల్ పంచాయతీ సర్పంచ్ ఉదయ్,తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ ద రాయల్, వడ్డే వెంకటేష్, ఈడిగ నాగభూషణం, టైలర్ సీనా, ఇమ్రాన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

### సి.యస్.ఐ. హోలి ట్రినిటి చర్చ్ లో

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు.

అనంతపురం **(కదిలించే వార్త) డిసెంబర్ 23:**అనంతపురం నగరంలోని అరవింద నగర్ లో ఉన్న సి.యస్.ఐ. హోలి ట్రినిటి చర్చ్ లో సోమవారం రోజున జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ్ నారాయణ్ శర్మ, జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సి), అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ, నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శమంతకమణి, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి, ఆర్డీవో కేశవ నాయుడు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, తహసిల్దార్ హరికుమార్, పాస్టర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## పంపనూరు ఆలయంలో సిబ్బందికి డ్రెస్ కోడ్

ఆత్మకూరు **(కదిలించే వార్త) డిసెంబర్ 23:** దేవదాయ ధర్మదాయ శాఖ, కమిషనర్ ,విజయవాడ వారి ఆదేశాల మేరకు పంపనూరు ఆలయంలో పనిచేయుచున్న సిబ్బందికి డ్రెస్ కోడ్ ఆదివారం నుంచి ప్రారంభమైంది . ఆదివారం సంధర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలాభిషేకం పంచామృత అభిషేకం అలంకరణ, ఆకుపూజ ,అర్చన చేశారు . మహానైవేద్యం సమర్పించి , మహామంగళహారతి ఇచ్చారు . కుజదోష కాలసర్పదోష సర్పదోష నివారణ కొరకు యాగమంటపంలో “శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హోమము” నిర్వహించారు. భక్తులు స్వామివారి అభిషేకం మరియు హోమము నందు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు . నేటి సోమవారం రోజున నిర్వహించవలసిన హుండీ లెక్కింపు కార్యక్రమం కొన్ని అనివార్య కారణాల చేత వాయిదా పడిందని ఈవో బాబు తెలిపారు .

# 2024: కలసి రాని కాలం

ఈ ఏడాది చోటు చేసుకున్న సంఘటనల్లో అతిముఖ్యమైనది.. తెలుగు రాష్ట్రాలకు సంబంధించినది.. మరి ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినది.. ఏదైనా ఉందంటే.. అది ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలే. 2024, మే 13వ తేదీన ఈ ఎన్నికల పోలింగ్.. అది కూడా ఒక విడతలోనే జరిగింది. జూన్ 4వ తేదీన ఈ ఎన్నిక ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో ఆంధ్రప్రదేశ్ ఓటరు చాలా క్లియర్ కట్‌గా స్పష్టమైన తీర్పు ఇచ్చాడు. ఈ ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన కూటమికి పట్టం కట్టాడు. గత అధికార వైసీపీకి ప్రతిపక్ష హోదా సైతం దక్కలేదంటే.. రాష్ట్ర ఓటరు ఎంత ముందు చూపుతో ఆలోచించి.. వ్యవహరించాడో ఈ ఫలితాలను పరిశీలిస్తే ఇట్టే అర్థమవుతోంది. 175 అసెంబ్లీ స్థానాల్లో కూటమి 164 స్థానాలను కైవసం చేసుకుందంటే.. ఇది మామూలు విషయం కాదని స్పష్టమవుతోంది. ఎందుకంటే.. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ 151 అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుంది. అలా అధికారంలోకి వచ్చిన వైసీపీ అధినేత వైఎస్ జగన్.. ముఖ్యమంత్రిగా పీఠం ఎక్కిన నాటి నుంచి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కాదంటూ.. మూడు రాజధానుల ప్రకటన చేశారు.

### ఎన్ని కష్టాలున్నా.. రాష్ట్రాన్ని బాగు చేయాలన్న లక్ష్యాన్ని మాత్రం విడిచి పెట్టను

దీంతో రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతులు ఆందోళనలు, ధర్నాలు, నిరసనలు చేపట్టారు. చివరకు న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు, అమరావతి నుంచి అరసవల్లి వరకు పాదయాత్రలు సైతం చేపట్టారు. వారి యాత్రలకు ఈ ప్రభుత్వం తీవ్ర అడ్డంకులను సృష్టించింది. అయితే ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్.. ఏపీ అసెంబ్లీ సాక్షిగా రాజధాని అమరావతికి మద్దతు ఇవ్వడం గమనార్హం. అలాగే సంక్షేమ పథకాల పేరుతో కోట్లాది రూపాయిలు.. ప్రజల ఖాతాల్లో వేశారు. ఆ క్రమంలో రాష్ట్రాభివృద్ధిని పూర్తిగా ఆయన పక్కన పెట్టేశారు. అంటే రాష్ట్రంలో రహదారులు, పరిశ్రమలు లేవు. దీంతో యువతకు ఉపాది లేకుండా పోయింది. యువత, ప్రజలు సైతం ఉపాధి కోసం పక్క రాష్ట్రాలకు తరలిపోయారు. ఇలా ఒక్కటి కాదు.. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం పురోగామి దిశగా కాకుండా.. తిరోగామి దిశగా పయనించిందనే విషయం దాదాపుగా అందరికీ అర్థమైంది. ఇక గత ప్రభుత్వ వ్యతిరేక విధానాల వల్ల.. రాష్ట్రంలోని పలు పరిశ్రమలు సైతం పక్కా రాష్ట్రాలకు తరలిపోయాయి. అందులో చిత్తూరు జిల్లాలోని అమర్ రాజా బ్యాటర్సీ ఉదాహరణ. అలాగే గత టీడీపీ ప్రభుత్వ హయాంలో వచ్చిన లూలు గ్రూప్ సైతం రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోయింది.

# రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసే పనిచేస్తున్నాయని,



హైదరాబాద్ : రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసే పనిచేస్తున్నాయని, ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ దాన్ని బీజేపీ పార్టీ నడిపిస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదు చేయడంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని మరోసారి రుజువయ్యిందని స్పష్టం చేశారు. ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి బీజేపీ పెద్దలను కలిసిన తర్వాతే కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసిందని తెలిపారు. “తొలుత సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో బీజేపీ పెద్దలను కలిశారు. ఆ తర్వాత గవర్నర్ కేసు నమోదుకు అనుమతి ఇచ్చారు. తదనంతరం ఏసీబీ కేసు నమోదు చేసిన మరునాడే ఈడీ కేసు నమోదు చేసింది. దీన్ని బట్టి చూస్తే ఆ రెండు పార్టీలు కలిసే పనిచేస్తున్నట్లు స్పష్టమవుతోంది”. సోమవారం నాడు ఎమ్మెల్సీ కవిత తెలంగాణ భవన్‌లో మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ%‘% ప్రాంతీయ పార్టీలు ఉండకుండా చేయాలన్నది కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి చేస్తున్న కుట్ర అని తెలిపారు. ముఖ్యంగా కేసీఆర్ వంటి బలమైన నాయకులను దెబ్బకొట్టాలని ఆ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని, కానీ వాటికి సాధ్యంకాదని తేల్చిచెప్పారు. కక్షసాధింపులో భాగంగానే కేటీఆర్ పై ఏసీబీ, ఈడీ కేసు నమోదు చేశాయని, ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నందునే కేటీఆర్‌ను టార్గెట్ చేశారని చెప్పారు.

### ప్రతిపక్షాలపై అటాక్ చేయడమే సీఎం పని

రాష్ట్రంలో ప్రతీకార పాలన సాగుతోందని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతీకార పాలనకు తెరలేపారని, ప్రతిపక్షాలపై అటాక్ చేయటమే పనిగా సీఎం లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికే అల్లు అర్జున్ వ్యవహారాన్ని ప్రభుత్వం తెరమీదికి తీసుకొచ్చిందని అన్నారు.

### ప్రభుత్వం నిర్లక్ష్యంగానే 57 మంది పిల్లలు చనిపోయారు..

తెలంగాణలో 10 శాతం కమిషన్ ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. అందరి కోసం కాకుండా.. కొందరి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ ప్రాధాన్యతలు పెద్ద వాళ్లపైనే ఉన్నాయని విమర్శించారు. మెఘా కృష్ణా రెడ్డి వంటి వారి కంపెనీలకు వేల కోట్ల రూపాయల బిల్లులు చెల్లిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్%‘% పేదలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలకు మాత్రం నిధులు విడుదల చేయడం లేదని ఎండగట్టారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా విషాహారం తిని గురుకులాల్లో 57 మంది పిల్లలు చనిపోయారని, వారి కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కాకపోవడం వల్ల అనేక మంది రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యాచరణ రూపొందిస్తామని ప్రకటించారు.

ప్రపంచ బ్యాంక్‌కు తెలంగాణ తాకట్టు..

సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను ప్రపంచ బ్యాంకుకు తాకట్టుపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ బ్యాంకుకు తాకట్టుపెడుతున్నా కమ్యునిస్టులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. ప్రపంచ బ్యాంకు చీకటి చరిత్ర నేపథ్యంలో పదేళ్ల పాటు ఆ బ్యాంకును కేసీఆర్ తెలంగాణకు దూరంగా ఉంచారని పేర్కొన్నారు.

### భూ భారతితో భద్రత ఉండదు..

భూభారతితో భూభద్రత ఉండదని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. భూభారతి చట్టం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను నాశనం చేస్తున్నదని అన్నారు. భూభారతి తిరోగమన చర్యగా అభివర్ణించారు. ధరణిపై విషప్రచారం చేశారని, ప్రజలు తిరిగి ధరణి వ్యవస్థనే కావాలని ఉద్యమించే పరిస్థితి వస్తుందని తెలిపారు.

### తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసే కుట్ర

తెలంగాణ అస్తిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీసే కుట్ర చేస్తున్నదని, దాన్ని తాము బలంగా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. గ్రామ గ్రామానా ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రతిష్టిస్తామని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఒక కొత్త ప్రాజెక్టు కూడా చేపట్టలేదని విమర్శించారు. ఇప్పటికే నడుస్తున్న ప్రాజెక్టులను కూడా పూర్తిచేయని పరిస్థితి కనిపిస్తోందని అన్నారు. ముఖ్యంగా కొద్దిపాటి నిధులు వెచ్చించి మూడు నాలుగు కిలోమీటర్ల మేర పనులు చేపడితే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ఇప్పటికే నీళ్లు అందేవని వివరించారు. కానీ ప్రాజెక్టును పూర్తి చేయడానికి మాత్రం ప్రభుత్వానికి మనసు రావడంలేదని స్పష్టం చేశారు. పరిమిత నిధులు వెచ్చించడం ద్వారా పూర్తయ్యే ప్రాజెక్టులను కూడా ప్రభుత్వం విస్మరించడం దారుణం అని అన్నారు.

### ఒక్కో మహిళకు రూ. 30 వేలు బాకీ

కేంద్ర ప్రభుత్వం నుంచి పుష్కలంగా నిధులు వస్తున్నాయని ప్రభుత్వమే చెబుతుంది కానీ ఒక పైసా కూడా ప్రజలకు చేరడం లేదని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ అమలు చేయడం లేదని, తద్వారా ఒక మహిళకు ప్రభుత్వం రూ. 30000 బాకీ పడిందని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు పేరిట బస్సుల సంఖ్యను తగ్గించారని, తద్వారా మహిళలే కాకుండా విద్యార్థులు కూడా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.

జగిత్యాలకే పరిమితం కాను..

మరోవైపు, జగిత్యాల నుంచి పోటీ చేస్తారా అని విలేకరులు అడగగా%‘%. తను కేవలం జగిత్యాలకే పరిమితం కాదని, రాష్ట్రవ్యాప్తంగా ఏ సమస్య వచ్చినా వెళ్తానని, రాష్ట్రవ్యాప్త కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని స్పష్టం చేశారు. అలాగే, తెలంగాణ జాగృతి, బీఆర్ఎస్ పార్టీ వేరువేరు కాదని, కలిసే పని చేస్తాయని కవిత చెప్పారు.

# ఏం ముఖం పెట్టుకొని మెదక్‌కు వస్తున్నవ్..



సీఎం రేవంత్‌రెడ్డి అడిగినవాళ్లను అదరగొడుతున్నాడని.. ప్రశ్నిస్తే పగబడుతున్నాడని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ మెదక్ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక క్రిస్మస్ కానుకలు ఇవ్వలేదని ఆరోపించారు. కేసీఆర్ అధికారంలో ఉండగా క్రిస్మస్ అధికారికంగా నిర్వహించామని గుర్తు చేశారు. అన్ని మతాలకు రేవంత్ రెడ్డి అన్యాయం చేశాడన్నారు. రేవంత్ ఏడాది పాలనలో ఓర్లుడే కానీ.. ఓదార్పు లేదన్నారు. అడిగినవాళ్లను అదరగొడుతుండని.. ప్రశ్నిస్తే పగబడుతుండని మండిపడ్డారు. అసెంబ్లీ లో రేవంత్ అన్ని అబద్ధాలు మాట్లాడుతూ.. అసెంబ్లీని అపవిత్రం చేశాడంటూ మండిపడ్డారు.

### రేవంత్ పాలనలో క్రైమ్ రేట్ 41శాతం పెరిగింది..

రాష్ట్రంలో క్రైమ్‌రేట్ 41శాతం పెరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ ఏడాది పాలనలో 25వేల కేసులయితే.. రేవంత్ పాలనలో 35వేల కేసులు పెరిగాయన్నారు. పరిపాలనలో సీఎంగా.. హోంమంత్రిగా ఫెయిల్ అయ్యాడని విమర్శించారు. ఏడాదిలో తొమ్మిది మత కల్లోలాలు జరిగాయని.. అసెంబ్లీలో ఆరు గ్యారెంటీల గురించి సీఎం చేతులెత్తేశారన్నారు. నమ్మి ఓట్లేస్తే ప్రజలకు గాడిద గుడ్డు మిగిల్చాడని.. ఏడాది లో రూ 1.25 లక్షల కోట్లు అప్పుచేసి కాంట్రాక్టర్ల కు బిల్లులిచ్చి కమిషన్లు తీసుకున్నాడని మండిపడ్డారు. కొత్త పథకాలు ఏమి ఇయ్యలేదని.. ఉన్న పథకాలు బంద్ పెట్టిండని ఆరోపించారు. రైతు భరోసా ఎప్పుడూ ఇస్తావని.. అడిగితె రెండు గంటల ఉపన్యాసమంతా చెత్త అని విమర్శించారు. ఏడాది పాలనలో రైతుబంధు ఇయ్యలే.. యాసంగి రైతుబంధు ఎప్పుడు ఇస్తావో చెప్పు అని అడిగామన్నారు. రైతులందరికీ ఎకరాకు రూ.15వేల రైతుబంధు ఇవ్వాలన్నారు. రైతులు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చుకుంటున్నారన్నారు. కౌలు రైలును సీఎం మోసం చేశాడని మండిపడ్డారు. సీఎం, మంత్రులకు కో ఆర్డినేషన్ లేదన్నారు.

### కోతలు లేకుండా రైతుబంధు ఇవ్వాలి

ఎకరం లోపు భూమి ఉన్న కూలీలుగా గుర్తించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. ప్రతి కూలీకి ఎలాంటి కోతలు లేకుండా రైతు బంధు ఇవ్వాలని.. తిండి పెట్టె రైతులకు తొండి చేసి రైతుబంధును ఎగ్గొట్టేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలను, లీడర్లను నిలదీయాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. కరోనా వచ్చినా కేసీఆర్ రైతుబంధు ఆపలేదన్నారు. రూ. 75వేల కోట్ల రైతుబంధు కేసీఆర్ ఇచ్చారన్నారు. సీఎం మెదక్ పర్యటనను స్వాగతిస్తున్నామన్నారు. ఏడుపాయల అమ్మవారి అమ్మవారి దగ్గర ముక్కు నెలకు రాసి ప్రయాచిత్తం చేసుకోవాలని సూచించారు. రుణమాఫీ చేస్తానని మాట తప్పిన రేవంత్ క్షమించమని అడుగాలని.. ముక్కోటి దేవుళ్ల మీద ఒట్టేసి రేవంత్ మాట తప్పిండని విమర్శించారు. మెదక్ జిల్లాలో ఏ ఊరుకైనా వెళ్లి రుణ మాఫీ అయిందా? అని వెళ్లి అడుగుదామని.. రుణమాఫీ అయితే నేను ముక్కు నేలకు రాస్తానన్నారు. ఇవ్వకుంటే నువ్వు రాస్తావా? అంటూ సీఎం రేవంత్‌కు సవాల్ విసిరారు. ఏం ముఖం పెట్టుకొని సిగ్గులేకుండా మెదకు వస్తున్నారని సీఎం రేవంత్‌ను హరీశ్‌రావు నిలదీశారు. 2లక్షలపైన ఎక్కువ రుణం ఉన్నవారు డబ్బులు కడితే ఇస్తానని చెప్పి మోసం చేశాడని.. మెదక్ జిల్లాలో ఒక్కరోజే ముగ్గురు రైతులు, ఏడాది పాలనలో నాలుగైదు వందల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ధాన్యం కొనడంలో ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందన్నారు. ధాన్యాన్ని రైతులు దళారులకు అమ్ముకున్నారని.. వడ్లు కొనడంలో చేతగాని ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ధాన్యం అమ్మిన రైతులకు ఇంకా డబ్బులు పడలేదన్నారు. మీడియా సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతి రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో లాభాల పంటలు

## టమోటా తోటలో మురళి

సోమల, : వ్యవసాయం అంటే ఇష్టపడే మురళి బీకాం పూర్తి కాగానే వ్యవసాయంపై దృష్టి సారించారు.ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేశారు.సోమల మండలం కరకమందకు చెందిన మురళి పంటల సాగులో రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించేశారు.10ఎకరాల్లో టమోటా, చెరకు, దోస పంటలను విడతల వారీగా సాగు చేయడం మొదలెట్టారు. ప్రతి పంటకు విత్తన శుద్ధి కోసం బీజామృతం, పంట ఎదుగుదలతో పాటు పురుగుల నివారణకు ఘన జీవామృతం, నీమాస్త్రం వంటి కషాయాలను తయారు చేసుకుని వినియోగించారు.తక్కువ వ్యయంతో పాటు అందుబాటులో లభ్యమయ్యే వస్తువులతో ఇవన్నీ తయారు చేసుకుంటున్నారు.పంటల నాణ్యత బాగుండడంతో మంచి ధరలు లభిస్తున్నాయి.ఏటా టమోటాలోనే మురళి రూ.లక్షలు సంపాదిస్తున్నారు.కోలారు,వడ్డిపల్లె, పలమనేరు మార్కెట్లకు టమోటాలను తరలించి మంచి ధర పొందుతున్నారు. సేంద్రియ ఉత్పత్తులతో మన ఆరోగ్యానికి భరోసాగా వుంటుందంటున్నారు.

### అభ్యుదయ రైతు హరికృష్ణ

పెనుమూరు, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): దశాబ్ద కాలంగా గోఆధారిత వ్యవసాయంతో అత్యధిక దిగుబడులు సాధిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు పసపల హరికృష్ణారెడ్డి. పెనుమూరు మండలం దాసరపల్లెకు చెందిన హరికృష్ణారెడ్డి తన మూడెకరాల పొలంలో జామ, నేరేడు, నిమ్మ, సపోటా, మామిడి, అరటి పంటలను సాగు చేస్తున్నారు.మరోవైపు దేవీ వరి వంగడాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, ఆకుకూరలు సాగు చేస్తున్నారు.రైతు సాధికార సంస్థలో చిరుద్యోగిగా కొనసాగుతూనే పది సంవత్సరాలుగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులో పంటలు పండిస్తున్నారు.దేశీయ ఆవులు పట్టుకుని బీజామృతం, జీవామృతం, ఆచ్ఛాదన, వాపన వంటి ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నారు. జామసాగులో పేరుమోసిన హరికృష్ణారెడ్డి చందన మాధురి అనే రకం



సాగుచేస్తూ ఎకరానికి 15 నుంచి 20 టన్నుల ఉత్పత్తి సాధిస్తున్నారు.చిరు ధాన్యాలు పండించి అత్యధిక ఆదాయం పొందుతున్నారు. పండించిన పంటలను మద్రాసు, బెంగళూరు, హైదరాబాదు, నంద్యాల, కడప, నెల్లూరు వంటి నగరాలకు పంపి మార్కెట్ చేసుకోగలుగుతున్నారు.వ్యవసాయంలో రసాయన ఎరువులు,మందులు, కలుపు మందుల వాడకం తగ్గించేందుకు వివిధ సంస్థలతో కలిసి ప్రకృతి వ్యవసాయ విధానాన్ని, గో ఆధారిత వ్యవసాయ పద్ధతులను విద్యార్థులకు, మహిళా సంఘాలకు, రైతులకు నేర్పిస్తున్నారు.ఇందుకోసం పులిగుంటీశ్వర ప్రకృతి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేశారు. హరికృష్ణారెడ్డి కృషిని గుర్తించిన లయన్స్ క్లబ్, జిల్లా ఉద్యానశాఖ, జిల్లా వ్యవసాయశాఖ, రైతునేస్తం ఫౌండేషన్ ఆయనకు పురస్కారాలు అందించాయి.

### సిరులు కురిపిస్తున్న తైవాన్

పెద్దపంజాణి,:పెద్దపంజాణి మండలంలోని లింగాపురం వద్ద సాగవుతున్న తైవాన్ రకం జామ పంట సిరులు కురిపిస్తోంది. పలమనేరుకు చెందిన డాక్టర్ బలరాం కుటుంబం లింగాపురం వద్ద తమ పొలంలో ప్రయోగాత్మకంగా తైవాన్ రకం జామను సాగు చేయిస్తోంది.వారి తరపున పని చేస్తున్న మునిరాజు దాదాపు 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఈ పంట సాగు చేశాడు. కర్ణాటక రాష్ట్రం నుంచి వంగడాన్ని తెప్పించారు. ఎకరానికి దాదాపు వెయ్యి మొక్కల వంతున 4500మొక్కలను పెంచుతున్నారు. ఒక్కో మొక్క వంద రూపాయలతో కొనుగోలు చేసిన ఈ తైవాన్ రకం జామ మొక్కలు నాటిన ఆరునెలలకు కాయలు కాస్తాయి.దాదాపు ఏడాది పొడవునా కాయలు కాస్తూనే ఉంటాయని మునిరాజ చెప్పారు. మొక్కలు నాటిన మొదటి ఏడాదిలోనే దాదాపు రూ 15 లక్షలకు పైగా ఆదాయం వచ్చిందన్నారు.దాదాపు 12 ఏళ్ళపాటు కాయలు కాస్తాయన్నారు. కోసిన కాయలను వ్యాపారులు తోటవద్దకే వచ్చి తీసుకుపోతుంటారని, లేని పక్షంలో పలమనేరు, కోలారు, బెంగళూరు, చెన్నై, విజయవాడ మార్కెట్లకు తరలిస్తుంటామన్నారు.ఎటువంటి వాతావరణ పరిస్థితులనైనా తట్టుకునే ఈ పంట ధరలు కూడా నిలకడగా ఉంటాయన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710